


షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

RNI : APTEL / 2023 / 89152

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 39 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 22 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 38 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 22 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-


## బస్సు ఎక్కితే..

# నో టికెట్!




- వచ్చే సంక్రాంతి నుంచే ఫ్రీ జర్నీ అమలు సాధ్యమేనా?
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గ ఉపసంఘం నియమకం
- హోం మంత్రి అనిత, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులు
- ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఇవ్వనుంది
- సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

**అమరావతి**

మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ (శనివారం) ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మంత్రి వర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గ ఉపసంఘం నియమకం అయింది . హోం మంత్రి అనిత, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కన్వీనర్‌గా ఈ ఉప సంఘం ఉండనుంది. ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఇవ్వనుంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈరోజు మంత్రి వర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. - మిగతా3లో



## మీకొచ్చిన ఇబ్బంది ఏమిటీ సీఎం చంద్రబాబు గారు..

- కాలయాపన తప్ప' ఫ్రీ బస్' అమలుపై చిత్తశుద్ధి లేదు
- కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు
- టీడీపీ , జనసేన పార్టీలకు కాలయాపన తప్పా ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదు
- అధికారం చేపట్టిన 6 నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి దాటవేశారు.
- బస్సులు కొంటున్నాం అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంత్రివర్గ ఉప సంఘం పేరుతో మరికొన్ని రోజులు సాగతీతకు సిద్ధమయ్యారు

**విజయవాడ**

మహిళలకు ఫ్రీ బస్ పథకం అమలుపై ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. కాలయాపన తప్పా ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత ఈ ప్రభుత్వంలో కనిపించడం లేదన్నారు. అధికారం చేపట్టి.. ఈ ఆరు నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి ఈ పథకం అమలును - మిగతా3లో

## 24న దేశవ్యాప్త కాంగ్రెస్ నిరసన

- అమిత్‌షా వ్యాఖ్యలపై కొనసాగిస్తున్న నిరసనలను మరింత తీవ్రతరం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది
- అమిత్‌షా వ్యాఖ్యలపై పార్టీ ఎంపీలు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు
- దేశంలోని అన్ని జిల్లాల్లోనూ 'బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్' నిర్వహించాలని కోరుతూ పార్టీ నేతలందరికీ ఒక సర్క్యులర్ జారీ





## కువైట్ చేరుకున్న ప్రధాని మోదీకి

- భారతీయ సాంప్రదాయంలో ఘన స్వాగతం..
- ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు
- ప్రధాని మోదీ కువైట్ రాకతో అక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఆనందం

## మధ్యతరగతికి మళ్లీ జీఎస్టీ బాదుడు




- ఈ వస్తువులపై ట్యాక్స్ పెంపు!
- పలు వస్తువులపై జీఎస్టీ పెరగనుంది.
- మధ్య తరగతి ప్రజలకు మరింత భారం కానుంది
- ఈ జీఎస్టీ పెంపుతో వివిధ రకాల వస్తువులకు ధరలు

## తెలుగు సినీ పరిశ్రమ

# ఏపీకి రావాలి

- డిప్యూటీ సీఎం పవన్ సంచలన వ్యాఖ్యలు..
- "గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆవేదన, బాధ తెలుసుకునేందుకే అటవీ ప్రాంతంలో పర్యటించా
- ఎన్నికలు కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదు
- ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడిచేందుకు ఉన్నామని కచ్చితంగా చెబుతున్నా
- డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నాం.
- అల్లూరి జిల్లాలో పవన్ పర్యటన
- బల్లగరువులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఓట్ల కోసం తాము పనిచేయడంలేదని స్పష్టీకరణ



**పాడేరు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఏటా రూ.350 కోట్లు కేటాయిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అల్లూరి జిల్లాలో ఏపీ పంచాయతీ రాజ్ శాఖ నిధులు రూ.105 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లు నిర్మిస్తున్నట్లు పవన్ వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో డోలీ కష్టాలు తీర్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యాడంటే ప్రతి గిరిజన యువకుడూ భాగమైనట్లేనని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బల్లగరువు, గుమ్మంతి గ్రామాల్లో డిప్యూటీ సీఎం పవన్ ఇవాళ (శనివారం) పర్యటించారు. బల్లగరువు కొండపై ఉన్న గిరిజనులను కలుసుకునేందుకు ఆయన కాలినడకన కొండపైకి - మిగతా3లో

## నేను తలుచుకుంటే

# ఒక్కడూ మిగడు

- మంత్రి అచ్చెన్నాయుడు మాస్ వార్నింగ్
- గత ఐదు సంవత్సరాలు రైతులను మాయ చేశారు
- 'అచ్చెన్నాయుడు కోపం నరం ఎప్పుడో తెగిపోయింది
- నన్ను వైసీపీ హయాంలో జైలులో పెట్టి అనేక ఇబ్బందులు పెట్టారు
- నాడూ నేడు పేరిట జగన్ కోట్లు దోచేశారు




**శ్రీకాకుళం**

వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు మంత్రి అచ్చెన్నాయుడు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. "అచ్చెన్నాయుడు కోపం నరం ఎప్పుడో తెగిపోయింది. నన్ను వైసీపీ హయాంలో జైలులో పెట్టి అనేక ఇబ్బందులు పెట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యర్థులపై కొరడా ఝులిపిస్తానని అందరూ భావించారు. కక్ష సాధింపు నా విధానం కాదు. నేను కక్ష సాధింపులకు దిగుతున్నానని కొన్ని పిచ్చి కుక్కలు మొరుగుతున్నాయి. నేను తలచుకుంటే ఒక్కడు మిగలడు. తప్పు చేసిన వాడు తప్పించుకోలేడు. చట్టం తన పని తాను - మిగతా3లో

# తెలుగు సినీ పరిశ్రమ ఏపీకి రావాలి

-మొదటిపేజీ తరువాయి

వెళ్లారు. గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఉపముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం వారితో కలిసి సంప్రదాయ థింసా నృత్యం చేశారు. అలాగే సంప్రదాయ డోలును వాయించారు.



**అభివృద్ధే లక్ష్యం..**

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆవేదన, బాధ తెలుసుకునేందుకే అటవీ ప్రాంతంలో పర్యటించా. ఎన్నికలు కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడిచేందుకు ఉన్నామని కచ్చితంగా చెబుతున్నా. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిరిజనుల అన్నీ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్నాం. బల్లగరువు, గుమ్మంతి గ్రామాల్లో నేడు 19 రకాల అభివృద్ధి పనులు ప్రారంభించాం. గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యం అవుతుంది. ప్రభుత్వం మారింది, పంచాయతీ సర్పంచ్‌లు తలఎత్తుకుని తిరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నాం.

**అదే ప్రధాని సంకల్పం..**

వంద మంది జనాభా ఉన్న ప్రతి గిరిజన గ్రామానికీ రోడ్లు వేయాలనేది ప్రధాని నరేంద్ర మోదీ మహా సంకల్పం. జనవరిలో రహదారుల నిర్మాణం కోసం కేంద్రం రూ.250 కోట్ల నిధులు ఇవ్వనుంది. అలాగే రోడ్ల నిర్మాణానికి ఏటా రూ.350 కోట్లు కేటాయిస్తాం. ప్రజల నమ్మకం గెలుచుకోవడానికే ఇక్కడికి వచ్చా. మా ఐదేళ్ల పనితీరు గమనించి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వండి. నేను, ముఖ్యమంత్రి చంద్రబాబు మనసు పెట్టకపోతే నేడు ఏజెన్సీ ప్రాంతాలకు రోడ్లు వచ్చేవి కావు. ఫైనాన్స్ ఎలా హ్యాండిల్ చెయ్యాలో నాకు తెలియదు, కానీ ప్రజల ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించడం మాత్రం తెలుసు. తిట్లు తిన్నాం, కుటుంబ సభ్యులను టార్గెట్ చేసినా భరించి నిలబడ్డాం. దాని ఫలితం నేడు ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది.

**గంజాయి వదిలేయండి..**

గంజాయిని సామాజిక సమస్యగా చూడాలి. గిరిజన ఆచార వ్యవహారాలు దాటి గంజాయి కమర్షియల్ అయ్యింది. యువత, పిల్లలు చెడిపోవడానికే అదే కారణం. కడపలో ఇటీవల విద్యార్థులు దాన్ని సేవించి మత్తులో టీచర్‌పై దాడి చేసి దారుణంగా ప్రవర్తించారు. గంజాయి సాగు వదిలేయమని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రత్యామ్నాయ మార్గాలు కల్పిస్తాం. ఈ మత్తుపదార్థం గ్రామాలను దాటి ఎగుమతి అయ్యే వరకూ వెళ్లడంతో ఏపీ గంజాయికి క్యాపిటల్‌గా మారింది. గంజాయిని మీరు వదిలే వరకూ నేను మిమ్మల్ని వదలను.

**సినీ పరిశ్రమ రావాలి..**

గిరిజన ఆచార వ్యవహారాలు నాకు చాలా ఇష్టం. మీ ఇంట్లో ఒక వ్యక్తి ప్రభుత్వంలో ఉన్నాడని గుర్తుపెట్టుకోండి. మంచి పని చేసే వాడికి ఆపద ఉండదు, ఉండకూడదు. దీన్ని నేను బలంగా నమ్ముతా. సినిమా కోసం నేనెప్పుడూ కల కనలేదు. దేశం, ప్రజల కోసం కలలు కన్నా. మనసు, బుద్ధి కలిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. తెలుగు సినిమా పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు రావాలి. విదేశాల్లో ఉండే చాలా సుందరమైన ప్రదేశాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి చోట షూటింగ్‌లు చేస్తే స్థానిక గిరిజనులకు ఉపాధి లభిస్తుందని" చెప్పారు.

**మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం: పవన్ కల్యాణ్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు.

"ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు.

**యువత గంజాయికి బలి**

యువత గంజాయికి బలి అవుతోందని.. వారిని వాటి నుంచి దూరం చేసేందుకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి వారికి స్వయం ఉపాధి కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా, అనంతగిరి మండలం, పినకోట పంచాయతీ, బర్లగూడ గ్రామం లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గంజాయి అనే మహమ్మారి నేడు ఊరు వాడ విస్తరించి దాని యొక్క విస్తత రూపాన్ని సమాజం మీద చూపిస్తుంది. యువత గంజాయి సేవించడానికి బానిసలై వారి యొక్క అమూల్యమైన జీవితాన్ని మరియు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. గంజాయి సేవించిన వారిలో నేర ప్రవత్తి పెరిగి సమాజం మీద చాలా చెడు ప్రభావం చూపిస్తుంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని కొందరు, అవసరానికి డబ్బులు వస్తాయన్న ఉద్దేశంతో ఇంకొందరు , గంజాయి వ్యాపారంలో భాగస్వాములై కటకటాలు పాలవుతున్నారు.

గంజాయి వలన సమాజం పై పెరుగుతున్న దుష్ప్రయోజనాలును తగ్గించడానికి, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం అయిన "స్వచ్ఛ సంకల్పము" ను అల్లూరి జిల్లా పోలీసులు ప్రారంభించారు. దీనిలో భాగంగా..డ్రోన్ కెమెరా తో గంజాయి పంటను గుర్తించి దానిని ధ్వంసం చేయడము. గంజాయి సాగుకు బదులుగా వేరే పంటల విత్తనాలను పంచడము.గిరిజన యువతకు స్వయం ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ కోర్సులో ట్రైనింగ్ ఇప్పించడం తర్వాత తగు ఉపాధి కల్పించడం. పాడేరు జిల్లా ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ని ఏర్పాటు చేసి గంజాయికి బానిసలైన వారికి సరైన వైద్యం ఇప్పించడము. అల్లూరి జిల్లా పోలీసులు తరుచుగా గ్రామాలలో పర్యటించి గంజాయి వలన కలిగే దుష్ప్రయోజనాలును ప్రజలందరికీ వివరించి,వాటికి దూరౌగా వారందరిని ఉండేట్లు సరైన అవగాహనను కలిగించడం. ప్రజలందరూ పోలీసు వారు కలిగిస్తున్న ప్రచారం పై అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలు సద్వినియోగ పరుచుకుని మాదకద్రవ్యాలకి దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు ను నిర్మించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ తదితరులు పాల్గొన్నారు.

## మీకొచ్చిన ఇబ్బంది ఏమిటీ
# సీఎం చంద్రబాబు గారు..

-మొదటిపేజీ తరువాయి

దాటవేశారంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల నిప్పులు చెరిగారు. కొత్త బస్సులు కొంటున్నామంటూ ఇన్నాళ్లూ చెప్పుకొచ్చారని.. కానీ ప్రస్తుతం మంత్రి వర్గ ఉప సంఘం పేరుతో మరికొన్ని రోజులు సాగతీతకు సిద్ధమయ్యారని ఆమె విమర్శించారు.



శనివారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తోందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంలో ఇన్ని బాలారిష్టాలు ఎందుకు ? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె సూటిగా నిలదీశారు. చిన్న పథకం అమలకు కొండత కసరత్తు దేని కోసమంటూ ఈ పథకం అమలుపై చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరిపై సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఈ పథకం అమలు చేసి చూపించారని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు.. ప్రస్తుతం ఉన్న బస్సుల్లోనే మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారన్న విషయాన్ని సైతం వైఎస్ షర్మిల ప్రస్తావించారు. ఈ పథకం అమలును బట్టి అదనపు ఏర్పాట్లను కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలు చేసుకున్నాయని వివరించారు. జీరో టిక్కెట్ల కింద నెలకు రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వడానికి మీ ప్రభుత్వం వద్ద నిధులు లేవా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఈ సందర్భంగా వైఎస్ షర్మిల నిలదీశారు.

మీకు మనస్సు రావడం లేదా?

మహిళల భద్రతకు మీకు మనసు రావడం లేదా ? అంటూ సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. ఈ పథకం అమలుకు తాము ఎప్పుడైనా సిద్ధంగానే ఉన్నామని ఆర్టీసీ యాజమాన్యం చెబుతోంటే మీకొచ్చిన ఇబ్బంది ఏమిటంటూ సీఎం చంద్రబాబును వైఎస్ షర్మిల నిలదీసే ప్రయత్నం చేశారు. కనీసం నూతన సంవత్సర కానుకగా అయినా.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సూచించారు. ఈ హామీ విషయంలో మీ చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

**ఉచిత ప్రయాణంపై భిన్నాభిప్రాయాలు..**

రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్నాయి. కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేశాయంటే.. ఆయా రాష్ట్రాలకు లెక్కకు మిక్కిలిగా ఆదాయం సమకూరుతోంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరగడంతో.. రాజధాని లేని రాష్ట్రంగా మారింది. మరోవైపు గత జగన్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో కోట్లాది రూపాయిలు వారి ఖాతాల్లోకి కుమ్మరించింది. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయినా.. అప్పు చేసిన నిధులు తీసుకు వచ్చి.. ఆయా పథకాల లబ్ది దారుల బ్యాంక్ ఖాతాలో వేశారు. దీంతో రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయింది.

**ఒక్కొక్క హామీ అమలు కోసం..**

అలాంటి వేళ.. 2024 మే మాసంలో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకొంటూ వస్తోంది. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో నిధులు సమస్యల తీవ్రమవుతోంది. దీంతో కేంద్ర సాయాంతోపాటు ప్రపంచబ్యాంకు నుంచి రుణాలు పొందేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

అలాంటి వేళ.. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేస్తే.. నిధుల సమస్య మరింత తీవ్రమవుతోందనే ఓ అభిప్రాయమైతే సర్వత్ర వ్యక్తమవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు రాష్ట్రంలో ఆర్థిక సమస్యలపై తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. అదీకాక.. కర్ణాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా.. చోటు చేసుకొంటున్న వరుస పరిణామాలపై ఆర్టీసీ సిబ్బంది సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

## బస్సు ఎక్కితే నో టికెట్!

-మొదటిపేజీ తరువాయి

తాజాగా ఈ పథకం అమలుపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే సంక్రాంతి నుంచే ఫ్రీ జర్నీ అమలు చేస్తామని, దీనికోసం ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోందని చెప్పిన విషయం తెలిసిందే.

**సమూల మార్పులు తీసుకువస్తాం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

పార్వతీపురం మన్యం జిల్లా: ఆర్టీసీ డిపోల సమూల మార్పులు తీసుకువస్తామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆరు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ఇవాళ(శనివారం) మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర. ప్రారంభించారు. ఆర్టీసీలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు నగదు పారితోషకాలను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి రాంప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆర్టీసీ డిపో నూతన భవనాలు శ్రీకారం చుట్టామని అన్నారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ మైదానం ఏర్పాటు చేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## నేను తలుచుకుంటే ఒక్కడూ మిగడు..

-మొదటిపేజీ తరువాయి

చేసుకుంటుంది" అని మంత్రి వెల్లడించారు.

**అంతా మాయే..**

గత ఐదు సంవత్సరాలు రైతులను మాయ చేశారని వైఎస్సార్సీపీపై విమర్శలు గుప్పించారు. సొంత పత్రికల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా మేలు చేస్తున్నట్టు ప్రకటనలు ఇచ్చుకునే మాయ చేశారన్నారు. జగన్ ఐదు సంవత్సరాల్లో రూ. 13 లక్షల కోట్లు అప్పు చేశారని తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొని రైతులకు ఆరు నెలల వరకు డబ్బులు వేసేవారు కాదన్నారు. 1600 కోట్లు రైతులకు జగన్ బాకాయిలు పెట్టారని విమర్శించారు మంత్రి. కూటమి ప్రభుత్వంలో నాలుగు గంటల్లోనే రైతు అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని.. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.

నాడూ నేడు పేరిట జగన్ కోట్లు దోచేశారని.. దానిపైన విచారణ వేస్తామని చెప్పారు. 117 జీవో తెచ్చి ప్రభుత్వ పాఠశాలలను ఎత్తేశారని విమర్శించారు. జనవరి 1 నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలులోకి తీసుకొస్తామన్నారు. మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల అభివృద్ధి కోసం 10 వేల ఎకరాలు సమీకరిస్తున్నామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి మూలపేట పోర్టుకు మొదటి షిప్ తీసుకువస్తామని వెల్లడించారు. మూలపేట పోర్టు నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి చర్యలు ప్రారంభించామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆదేశాలు

**కాకినాడ :** కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతి ఆపొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ లేఖ రాసింది. అందులో భాగంగానే "సీజ్ ది షిప్"తో ప్రాచుర్యం పొందిన స్టెల్లా షిప్‌ను పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతయ్యే బియ్యం, నూకల విషయంలో అధికారులు తనిఖీల పేరుతో ఇక్కట్లు కలిగించొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్) ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఒకవేళ బియ్యం ఎగుమతులను అడ్డుకుంటే, అది కేంద్ర ప్రభుత్వానికి, విదేశీ ప్రభుత్వాలకు మధ్య జరిగిన ఒప్పందాలను ఉల్లంఘించడం అవుతుందని స్పష్టం చేసింది.ఆఫ్రికా దేశాల్లో ఆకలి నివారణ, అక్కడి ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ఇండియా–ఆఫ్రికా మధ్య కుదిరిన గవర్నమెంట్ టూ గవర్నమెంట్ (జీటూజీ) ఒప్పందంలో భాగంగానే ఎగుమతి చేస్తున్నామని, తనిఖీల పేరుతో ఆటంకం పరచవద్దని సూచించింది. జీటూజీ ఒప్పందంలో భాగంగా కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు బియ్యం, నూక ఎగుమతి అవుతోంది. ఇందులో రేషన్ బియ్యం ఉందనే అనుమానంతో ఎగుమతిని అడ్డుకుంటున్నారు. అది సరికాదని ఎన్‌సీఈఎల్ తన లేఖలో వివరించింది.ఎగుమతులకు ఆటంకం కలిగిస్తే అది ఇండియాతో కుదిరిన జీటూజీ ఒప్పందం ఉల్లంఘన అవుతోందని, అంతర్జాతీయంగా సమస్యలు వచ్చిపడతాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బియ్యం ఎగుమతులను అడ్డుకోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ విషయమై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరచూ ఎన్‌సీఈఎల్‌కు మెయిల్స్, ఫోన్లు చేస్తూ.. ఎగుమతులను నిలిపివేయడంపై ప్రశ్నిస్తోందని ఎన్‌సీఈఎల్ లేఖలో వివరించింది.రాష్ట్రంలోని రైతులు వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రైస్ మిల్లులకు పంపిస్తుందని, అందులో ఆడించిన రైస్‌ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి రాష్ట్ర ప్రభుత్వం పంపుతుంది. అయితే ఎఫ్‌సిఐకి పంపే బియ్యంలో కొంత వరకు తిరస్కరణకు గురవుతోంది. ఆ బియ్యాన్ని మిల్లులు నూకగా ఆడించి వాటిని బహిరంగ మార్కెట్లలో విక్రయిస్తారు. ఆ బియ్యం నూకలనే కేంద్ర ప్రభుత్వం తరపున ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని లేఖలో పేర్కొంది.నూకల్లో రేషన్ బియ్యం ఆనవాళ్లు 0.01 శాతం నుంచి 0.1 శాతం వరకు ఉంటాయని, అది సహజమేనని ఎన్‌సీఈఎల్ పేర్కొంది. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతి అవుతున్నాయన్న కారణంతో.. పోర్టు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టు ద్వారా కేంద్రం తరపున తాము ఎగుమతి చేస్తోన్న నూక బియ్యంలో.. రేషన్ బియ్యం ఆనవాళ్ల పేరుతో నమూనాలు సేకరించి బియ్యాన్ని సీజ్ చేస్తున్నారని ఎన్‌సీఈఎల్ అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో స్టెల్లా షిప్‌ను కూడా పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజుల్లో ఆ షిప్ కాకినాడ యంకరేజ్ పోర్టు నుంచి బయలు దేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాకినాడ పోర్టులో బియ్యం షిప్‌లో లోడ్ చేసేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశించదిండి. బియ్యం ఎగుమతి చేసేందుకు అన్ని అనుమతులు ఉండటంతో.. ఈ నిర్ణయం తీసుకుంది.ఈఏడాది సెప్టెంబర్‌లో బియ్యం ఎగుమతులపై నిషేధాన్నికేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. బియ్యం ఎగుమతులను అనుమతించింది. తక్షణమే అమల్లోకి వచ్చేలా టన్నుకు కనీస ఎగుమతి ధర.. లేదా ఎంఈపీగా 490 డాలర్లని విధించింది. ఎంఈపీ అనేది ఒక ఉత్పత్తిని విదేశీ కొనుగోలుదారులకు విక్రయించడానికి ఉద్దేశించిన నిర్ణీత కనీస ధర. అంటే, ఈ ధర కన్నా తక్కువ ధరకు ఎగుమతి చేయడానికి వీలు లేదు. అతి తక్కువ ధరలకే భారీగా ఎగుమతులు చేయడాన్ని నిరోధించడానికి ఎంఈపీలను నిర్ణయిస్తారు

## ఉచిత విద్యుత్ పై గందరగోళం

ఒంగోలు : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సర్దుబాటు ఛార్జీలపై రగడ కొనసాగుతుండగానే మరోవైపు గ్రామాలు, పట్టణాల్లో పంపిణీ సంస్థల హడావుడితో వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. ఇంటింటి తనిఖీల పేరుతో విజిలెన్స్ సిబ్బంది గృహ వినియోగదారుల్లో సబ్సిడీ కనెక్షన్ల తనిఖీ చేపట్టారు. ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేని వాటిని తొలగిస్తామని చెబుతున్నారు. ఇళ్లలో ఒకటి కంటే ఎక్కువ ఏసీలను వినియోగించే వారితో పాటు గతంలో ఉచిత విద్యుత్ పథకం అమలు కోసం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేని వాటిని తొలగిస్తామని గ్రామాల్లో చెబుతున్నారు. దీనిపై అధికారికంగా విద్యుత్ పంపిణీ సంస్థల నుంచి ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలదేని అధికారులు చెబుతున్నారు.ఉచిత కనెక్షన్ల ఏరివేతతో పాటు అదనపు లోడ్ వినియోగిస్తున్న వారి నుంచి లోడ్ ఛార్జీలను వసూలు చేసేందుకు ఇంధన శాఖ రెడీ అవుతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గృహ వినయోగదారులను తనిఖీ చేసి ప్రస్తుతం ఉన్న క్యాటగిరీల నుంచి మరో క్యాటగిరీకి కనెక్షన్లను మారుస్తున్నట్టు చెబుతున్నారు. ఈ మేరకు జనవరి మొదటి వారంలో జారీ చేసే బిల్లుల్లో అదనపు లోడ్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుందని వినియోగదారులకు మౌఖికంగా చెబుతున్నారు. గృహ అవసరాల కనెక్షన్లలో ఒక్కో కిలో వాట్‌కు దాదాపు రూ.3500 వరకు వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. ప్రస్తుత వినియోగాన్ని బట్టి దానిని పెంచుతున్నారు. దీంతో ఒక్కొక్కరిపిపై ఏడెనిమిది వేల వరకు భారం పడనుంది.మరోవైపు లోడ్ సర్దుబాటు, సబ్సిడీ కనెక్షన్ల తొలగింపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. దీంతో విద్యుత్ ఛార్జీలు, సబ్సిడీల వ్యవహారంలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పరిణామాలు గందరగోళానికి కారణం అవుతున్నాయి.ఏపీలో అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతంతో ఏపీలో 15,17,298 ఎస్సీ కుటుంబాలు, 4,75,557 ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం లో లబ్ధిదారులుగా ఉన్నార?. మొత్తం 19,92,855 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ను అందించేందుకు నెలకు సుమారు రూ.477.30 కోట్లు వినియోగిస్తున్న?రు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం



## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన పరిసరాల శుభ్రతా కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, కలెక్టరేట్, నగరపాలక (తరువాయి 4లో...)

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- పట్టణంలో జరిగిన భూ ఆక్రమణల పై కఠిన చర్యలు
- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పృధులగిరి లక్ష్మీనరసింహస్వామి
- భూముల్లో గోశాల నిర్మిస్తే అభ్యంతరం లేదు
- మంత్రి స్వామి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

వివిధ ప్రజా సమస్యలపై వచ్చే అర్జీల్లో సుమారు 70 శాతం అర్జీలు భూ సమస్యల పై వస్తుండటంతో వాటికి శాశ్వత పరిష్కారం చేపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం పొదిలి పట్టణంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలసి హాజరయ్యారు. భూ సమస్యల పై వచ్చిన అర్జీలను ప్రజల నుండి స్వీకరించి సంబంధిత సమస్యల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ ప్రజా సమస్యలపై వచ్చే అర్జీల్లో సుమారు 70 శాతం అర్జీలు భూ సమస్యలపై వస్తుండటంతో వాటికి శాశ్వత పరిష్కారం చేపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైతే ఈ సదస్సుల నిర్వహణ గడువును పొడిగించడానికి కూడా తమ ప్రభుత్వం వెనుకాడదని చెప్పారు. రెవెన్యూ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.సి.ఎల్.ఏ. జనవరి మొదటి వారంలో మన జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో పర్యటిస్తారని మంత్రి స్వామి తెలిపారు. పొదిలి మండలంలో 9400 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేస్తే వాటిలో 706 ఎకరాలలో అక్రమాలు జరిగాయన్నారు. తమపై కుటుంబాలు ఆధారపడిన విషయాన్ని గుర్తెరిగి అధికారులు అక్రమాలకు ఆస్కారం లేకుండా పనిచేయాలని మంత్రి చెప్పారు. వేణుగోపాల స్వామి భూముల వల్ల సర్వే నెం.251 లోని ప్రజల భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నందున రిజిస్ట్రేషన్ చేయలేని సమస్య తలెత్తిందని, దీని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్యాక్రాంతమైన ఆరామక్షేత్రం విషయంలో సర్వే చేసి బిసిలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పొదిలిలోని పృధులగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి భూముల్లో గోశాల నిర్మిస్తే అభ్యంతరం లేదని, ఇతర నిర్మాణాలు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా దేవాలయానికి ఆదాయం వచ్చేలా కళ్యాణ మండపం వంటి నిర్మాణాలు చేపట్టడాన్ని పరిశీలిస్తామన్నారు. వచ్చే మూడు ఏళ్లలోపే తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ దిశగా అన్ని జిల్లాల అధికారులతో ఉప ముఖ్యముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలవద్దకే పరిపాలన తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు తాజాగా రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతోనే అధికారులను ప్రజల వద్దకు చేర్చి రెవెన్యూ సదస్సులు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పొదిలి - మర్రిపూడి రోడ్డును 2018లో తమ ప్రభుత్వంలో మంజూరు చేయించామని, అనంతరం ప్రభుత్వం మారిందని, మళ్లీ తామ అదే కాంట్రాక్టరుతో మొదలు పెడుతున్నామని మంత్రి చెప్పారు. వచ్చే నెలలో నే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పనికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. భూ సమస్యల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొదిలి పట్టణంలో కబ్జాకు గురైన చిన్న చెరువు స్థలాన్ని రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను ఆయన కోరారు. అదే విధంగా పెద్ద చెరువు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.50 కోట్లు నిధులు మంజూరు కాకుండా మంజూరైనట్లుగా కాంట్రాక్టర్‌ను బెదిరించి గత ప్రభుత్వ పాలకులు పనులు చేయించారన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తన పై ఉందన్నారు. త్వరితగతిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు సంబంధించిన పైపు లైన్‌కు ఆర్థిక పరమైన అంశాలను పరిశీలించి నిధులు విడుదలకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్నీ రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. అన్ని శాఖల అధికారులను రెవెన్యూ సదస్సులవద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు. వచ్చిన ఆర్జీలను నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, తహాశీల్దార్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ గోదా దేవి అమ్మవారి సారే సమర్పణ





### విశేష అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చిన గోదా దేవి, పద్మావతి సమేత రంగనాథ స్వామి వారు

### గోదాదేవి, పద్మావతి అమ్మవారికి సారె, వడి బియ్యం సమర్పించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 21)

ధనుర్మాసం తిరు నక్షత్రం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ గోదా దేవి అమ్మవారికి సారే సమర్పణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి నేతృత్వంలో జరిగిన అమ్మవారికి సారే, వడి బియ్యం సమర్పణ పండుగలోమహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. ధనుర్మాసం తిరు నక్షత్రం సందర్భంగా శనివారం శ్రీ హరిహర క్షేత్రం మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలసి గోదాదేవికి పట్టు చీర, రవికే, గాజులు,పసుపు,కుంకుమ,సుగంధ ద్రవ్యాలు,విశేష రకాల, పండ్లు, అమ్మవారి ప్రీతి కరమైన పిండి వంటలతో అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించారు. అమ్మవారి (తరువాయి 4లో...)

## వెలిగొండ ద్వారా నీరు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు

### సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

### విలేకరుల సమావేశంలో వై పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 21)

బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులపై చిత్తశుద్ధి ఉంటే వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి తాగు, సాగునీటి అవసరాలను తీర్చాలని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తామని అడ్డగోలు హామీల నుంచి ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయాడని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ, ఇతర కీలకమైన హామీలన్నీ గాలి కోదిలేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు జిల్లాల నీటి అవసరాలను తీర్చే వెలిగొండ ప్రాజెక్ట్ పై కల్లబొల్లి కబుర్లే చెప్పారని,ఆయన ఇచ్చిన హామీ నీటి మూటనే అయిందన్నారు. ముఖ్యమంత్రిగా 2014లో పదవీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టును రూ.1,415 కోట్లు ఖర్చు చేసి 2017 వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని,ప్రస్తుత బీజేపీ ఎంపీ సీఎం రమేష్ వంటి కాంట్రాక్టర్లకు 2వ టన్నెల్ పనులు అప్పజెప్పారన్నారు.దానిపై రూ.650 కోట్లు ఖర్చు చేశారని, అయినా అది పూర్తి కాలేదన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత సీఎం రమేష్‌కు కట్టబెట్టిన రెండో టన్నెల్ మిగిలిన పనులను రద్దు చేసి, వాటికి రివర్స్ టెండరింగ్ నిర్వహించారని గుర్తు చేశారు . గత చంద్రబాబు ప్రభుత్వం అప్పగించిన ధరల కన్నా రూ.62 కోట్లకు తక్కువకు దాన్ని పూర్తి చేయడానికి మెఘా సంస్థ ముందుకు వచ్చిందని,దాంతో మెఘా సంస్థకు 7.7 కిలోమీటర్ల సొరంగం పనులను అప్పగించారని అది పూర్తయిందన్నారు.



దానిపై.1,046 కోట్లు వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. చంద్రబాబు తన సొంత మనుషులకు కాంట్రాక్టు కట్టబెట్టి పూర్తి చేయలేని వెలిగొండ టన్నెల్ పనిని వైఎస్ జగన్ పూర్తి చేయించారన్నారు. వెలిగొండ రెండో టన్నెల్ పని సంవత్సరం క్రితమే పూర్తి అయిందన్నారు. తద్వారా జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. త్రాగునీటిని సా గు నీటిని విడుదల చేయాల్సిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడ్జెట్లో అరకొర కేటాయింపులు జరిపి, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల వద్ద నుండి, ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని ఎప్పుడు విడుదల చేస్తారనే విషయంపై ఎటువంటి ప్రకటన చేయడం లేదని మండిపడ్డారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలిసి వెలిగొండను పూర్తి చేయాలని తమ పార్టీ తరపున కోరుతామన్నారు.

# చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ గోదా దేవి అమ్మవారి సారే సమర్పణ





కీర్తనలను, భజనలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్యత్తూ వైకుంఠం తలపించింది. ధనుర్మాసం సందర్భంగా క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోదా దేవి సమేత శ్రీ రంగ నాథ స్వామి వారికీ ప్రాతకాలంలో స్వామివారికి అమ్మవారికి తిరుప్పళ్లాండు, తిరుప్పాల్లెలుచి, తిరుప్పావై పారాయణం ప్రధమ ఆరాధన, పూజ,అర్చన పూలతో అలంకారం నైవేద్యం హారతి సాత్తుమోరై ఆరవ పాశురం సమర్పణ నిర్వహించారు.



**కన్నుల పండువగా అమ్మవారి నగరోత్సవం**

ధనుర్మాసం తిరు నక్షత్రం సందర్భంగా లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి అమ్మవారి నగరోత్సవం అత్యంత కమనీయంగా జరిగింది చీమకుర్తి పల్లపోతు వారి వీధిలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నుండి సాగిన అమ్మవారి నగరోత్సవం చీమకుర్తి పురవీధుల్లో అత్యంత శోభాయమానంగా జరిగింది హరి హర క్షేత్రం వరకు సాగిన నగర ఉత్సవంలో మహిళలు అమ్మవారి సారే, వడి బియ్యంతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజనలు కీర్తనలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి మహిళలు అమ్మవారికి సారె, వడి బియ్యం, సమర్పించారు. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు,




శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా వెంకట ప్రసాద్ దంపతులు శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా పుష్పలత, శిద్దా జయభారతి, కొలిపర్తి వెంకట సుందరం, మద్ది వెంకట్రావు, మందపాటి శ్రీనివాసరావు, నల్లమల్లి శంకర్, వడ్డీ కాసులు, నూనె హేమ సుందర్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, వడ్డీ కాసులు, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు, హరి వెంకట కుమారా చార్యులు,సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ, దామోదర్, భార్గవ్ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.

# పొదిలిలో అట్టహాసంగా జగనన్న జన్మదిన వేడుకలు









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 21)**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్‌లో వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కాపురం వైసీపీ ఇన్‌ఛార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు హాజరై నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి అందరికి తినిపించారు. ముందుగా పెద్ద బస్టాండ్ సెంటర్‌లోని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం, వైసీపీ నాయకులు మాజీ జడ్పీటిసి వి సాయి రాజేశ్వరరావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపిపి కెవి నరసింహారావు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి, వర్షం ఫిరోజ్, ముల్లా జాకీర్, షేక్ గౌసియా, ఇతర నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



సిబ్బంది పాల్గొని చెత్తాచెదారాన్ని తొలగించారు. పిచ్చి మొక్కలను పీకి చీపురుతో కలెక్టరు ఊడ్చారు. జాయింట్ కలెక్టరు ఏకంగా కొడవలితో కలుపు తీసీ చెత్తను ఎత్తి మున్సిపల్ ట్రాక్టరులో వేసి సిబ్బందిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రతా కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా “క్లీన్ ప్రకాశం-గ్రీన్ ప్రకాశం” నినాదంతో ఈ కార్యక్రమాలను చేపట్టామన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అన్ని బహిరంగ ప్రదేశాలలో, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాలలో శుభ్రతా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చేనెల మూడవ వారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ ను క్లియర్ చేసే కార్యక్రమం చేపడతామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ఆమె చెప్పారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో టాయిలెట్ల నిర్వహణ పైనా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రభుత్వం చేపట్టే ఈ పరిశుభ్రతా కార్యక్రమాలలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చినఓబులేసు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా జగనన్న జన్మదిన వేడుక

## వైసిపి కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**- 3800 మహిళలకు చీరలు పంపిణీ - 78 మంది రక్తదానం - 6,000 మందికి అన్నదానం**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 21)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా 78 మంది రక్తదానం చేయగా 3800 పైచిలుకు మహిళలకు చీరలు పంపిణీ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైసీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఘనంగా నిర్వహించుకుంటున్నారన్నారు. అలానే సంక్షేమ పాలన అందించిన జగనన్నకు రాష్ట్ర ప్రజలు ఎప్పుడు వెన్నంటే ఉంటారని అన్నారు. అలానే అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. ఏది ఏమైనా జగనన్న సంక్షేమ పాలన తిరిగి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పీటీసీ సభ్యుడు కస్తూరి రెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్ పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మి పీసీపల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఒకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి వయసు ఎంపీపీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, పామూరు జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,, కాకర్ల వెంకటేశ్వర్లు, హెచ్ఎం పాడు మండలం పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,గురు ప్రసాద్, కనిగిరి మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రసూల్ డాక్టర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి మహిళా నాయకులు నాగమణి, నాగూర్‌బి, భారతి, తదితరులు పాల్గొన్నారు.







# దివ్యాంగురాలుకు డాక్టర్ ప్రణీత్ సాయం



**(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, డిసెంబర్ 21)**

ఆత్మకూరు పట్టణం 15వ వార్డులో నివసిస్తున్న దివ్యాంగురాలు కొమరగిరి రమణమ్మకు శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల అధినేత, డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ రెండు నెలల నిత్యవసర సరుకులను ట్రస్ట్ సభ్యుడు తోడేటి అశోక్ ద్వారా రమణమ్మకు అందించారు. గత ఆరు సంవత్సరాల నుండి రమణమ్మకు డాక్టర్ ప్రణీత్ , ప్రతి నెల సరుకులు అందజేస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. రమణమ్మ కుటుంబ సభ్యులు డాక్టర్ ప్రణీత్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 21)**

వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్ పుట్టిన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖరు మరియు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, వైయస్‌ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌజన్యంతో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చలమారెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ బుజ్జి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వజ్రాల ఆది రెడ్డి, వైసిపి నాయకులు మెట్టు నాగార్జున రెడ్డి, రేలా రమణారెడ్డి, నరాల రామచంద్ర యాదవ్, మండల యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్, సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జునరెడ్డి, కంచర్ల సుబ్బయ్య, మూల సత్యంరెడ్డి, ఉప్పలపాటి పెద్ద కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 21)**

మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘణంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి. శేష్ రెడ్డి,పాస్టర్ బిషప్ చాట్ల ఐజాక్ రాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్దులు తయారు చేసిన గణిత ప్రాజెక్టు నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్యం, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, హరిష్ చంద్ర, స్కూల్ ఇన్చార్జిలు గౌరీ, నాగజ్యోతి, లక్ష్మీరెడ్డి, బాలా నాగలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు అంజయనాయక్, పాఠశాల సిబ్బంది, విద్యార్ధిని, విద్యార్ధులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మెగా ఫుడ్ ఫెస్టివల్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21) మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు ప్రిన్సిపల్ , డైరెక్టర్ కే.రంగయ్య





ఆధ్వర్యంలో మెగా ఫుడ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శర్వాణి, మాజీ మునిసిపల్ చైర్మన్ రాధిక, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధినేత గోళ్ళ వరలక్ష్మి, వినోద్ హాస్పిటల్స్ డాక్టర్ వింధ్య వైష్ణవి, డాక్టర్ సుష్మ , స్థానిక రెస్టారెంట్‌ల చెఫ్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ మెగా ఫుడ్ పెస్ట్ కు సుమారు 210 రకాల వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఇటువంటి ప్రదర్శన వలన విద్యార్థులకు ఆరోగ్య పరమైన పోషక విలువలు తెలుస్తాయని, ఇంట్లో వండిన వంటలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం నేర్చు కుంటారవి కే.రంగయ్య వివరించారు. ప్రదర్శనకు వచ్చిన వంటకాలలో టాప్ 10లను మమారు 800 నుండి న్యాయనిర్ణేతలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు అతిథులు ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఒకేషనల్ జూనియర్ కాలేజీ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిసెంబర్ 21) మాచర్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ వోకేషనల్ జూనియర్ కాలేజ్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా కాలేజీ విద్యార్థులు యేసుక్రీస్తు ను కీర్తిస్తూ కీర్తనలు ఆలపిస్తూ సందడి చేశారు. అనంతరం హెబ్రోను పాస్టర్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ వోకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పాపులకు ప్రాణం పెట్టడానికి పరిశుద్ధ ఆత్మతో భూమిపై కొచ్చి రక్తం చిందించి మరణించి, తిరిగి లేచిన మహనీయుడు, ఏసుక్రీస్తు, అని అతని జన్మదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషంతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ప్రియ కుమారులుగా జీవించాలని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు . ఏసుక్రీస్తు ప్రబోధించిన అహింస శాంతి క్షమాగుణం తగ్గింపు లక్షణాన్ని కలిగి విద్యార్థులు చదువులో రాణిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తమ పాటలతో డాన్సులతో సందడి చేశారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా కళాశాల నందు ఏర్పాటుచేసిన విందులో స్థానిక కళాశాలలకు చెందిన పలువురు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ వోకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులను ఆశీర్వదించారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 21) గ్రామాలలో దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ శైలేందర్ కుమార్ తెలిపారు. మండలంలోని తంగిరాల పల్లి సచివాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సదస్సుకు 39 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ గోపి, మండల సర్వేయర్ గోపాల్‌రెడ్డి, విఆర్‌ఓ, సర్పంచ్ నాగమల్లేశ్వరి, టిడిపి నాయకులు ఎల్లయ్య, నక్క శీను, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మార్కాపూరం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేసేది ఎప్పుడు

### వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడు

### మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేస్తే ఉద్యమిస్తాం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 21) తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేస్తామని, వెలుగొండ ప్రాజెక్టు కి అధిక సంఖ్యలో నిధులు కేటాయించి తోరతి గతిన పూర్తి చేస్తామని, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని పరుగులు పెట్టి ఇస్తామని, మార్కాపురంలో షాదీ ఖానా నిర్మాణాన్ని త్వరగా తిను పూర్తి చేస్తామని పలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా వాటి గురించి మాట్లాడక పోవడం శోచనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు మార్కాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్డీఏ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం వర ప్రసాదిని అయిన వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం ప్రారంభించి మూడు దశాబ్దాలు అయిన వైసీపీ మరియు తెలుగుదేశం ప్రభుత్వాలు ప్రాజెక్ట్ నిర్మాణంలో అలసత్వం వహించాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 80 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే మిగిలిన 20 శాతం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో జగన్, చంద్రబాబు ఇద్దరు విఫలం చెందారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ముష్టి 300 కోట్లు కేటాయించి రెండు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని కనీసం 5000 కోట్లు ఉంటే తప్ప ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాదని నిర్వాసితులకే దాదాపు 2000 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అవసరం అవుతాయని ఆయన అన్నారు. వెనుకబడ్డ ప్రాంతమైన మార్కాపురం రెవిన్యూ డివిజన్ కేంద్రంగా మార్కాపురం, గిద్దలూరు ,ఎర్రగొండపాలెం ,దర్శి, కనిగిరి




నియోజకవర్గం కలిపి పశ్చిమ ప్రకాశం పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వ హయాంలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 65 రోజులపాటు పెద్ద ఎత్తున అన్ని పక్షాలను కలుపుకొని ఆనాడు కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమించింద ని జిల్లా ఏర్పాటు చేస్తామని ఆనాడు చెప్పిన వైసీపీ నాయకులు జిల్లా ఏర్పాటు చేయకుండా మోసం చేశారని, ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు లోకేష్ మార్కాపూర్ పర్యటన సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపూర్ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి 6 నెల లైనా ఆ ఊసే లేకపోవడం దురదృష్టకరమని సైదా అన్నారు. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉన్న వెనుకబడ్డ ప్రాంతమైన మార్కాపురంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు విషయంలో గత ప్రభుత్వం దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో 500 కోట్ల వ్యయంతో కాలేజీ నిర్మాణానికి నిధులు కేటాయించి దాదాపు 170 కోట్ల రూపాయలతో బాలికల వసతి గృహం, బాలుర వసతిగృహం, మెడికల్ కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ బ్లాక్ వన్, బ్లాక్ టు, బ్లాక్ త్రీ, ఇప్పటివరకు 60 శాతం నిర్మాణం పూర్తయిందని, కాలేజీ చుట్టూ దాదాపు 80 శాతం కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా పూర్తయిందని అయితే హాస్పటల్ మెయిన్ బ్లాక్ పునాదిలోనే మిగిలిపోయిందని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపేసి మేఘ ఇంజనీరింగ్ కంపెనీ తట్టా, బుట్టా సర్దుకుని వెళ్లిపోయిందని ఈ మెడికల్ కాలేజీని నారాయణ మెడికల్ కాలేజ్ యాజమాన్య సంస్థకు, ప్రైవేటు రంగానికి అప్పజెప్పాల ని దుష్ట బుద్ధితో ప్రభుత్వం ఆలోచించేసినట్టుగా తెలుస్తుందని దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సైదా అన్నారు. గతంలో ఒక వెలుగు వెలిగిన జిల్లాలో దాదాపు లక్ష కుటుంబాల పాడి రైతులకు ఉపాధి కల్పించి న గత ప్రభుత్వ హయాంలో మూతబడి న జిల్లా పాల కేంద్రాన్ని వెంటనే తెరిపించాలని పాడి రైతుల్ని అలాగే దాదాపు 1000 కోట్లు విలువ గల జిల్లా పాల కేంద్రం ఆస్తులను కాపాడాలని సైదా డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గంలో షాదీ ఖానా నిర్మాణాన్ని మధ్యలోనే ఆగిపోయిందని దానికి నిధులు కేటాయించి త్వరగా తిన పూర్తి చేయాలని, అలాగే మార్కాపూర్ పట్నంలో చెరువుల ఆక్రమణ గురికాకుండా, ఖరీదైన మున్సిపల్ స్థలాలు ఆక్రమణ గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మార్కాపురం చెరువుపై ట్యాంక్ బండ్ త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని అలాగే రోడ్లను, గుంతలను మరమ్మత్తులు చేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని సైదా కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోసే, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిసిసి సభ్యులు తిరుమల శెట్టి రామయ్య , న్యాయవాది షేక్ మతిన్, కొనకల మెట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిసినం ఇమ్మానియేల్, పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముల్లా జిల్లాని, మైనార్టీ నాయకులు షేక్ బాషా, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, షేక్ సుభాని, ఇస్మాయిల్, షేక్ ఇమ్రాన్, సయ్యద్ అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాకు గొడుగు పడుతున్న కూటమి ప్రభుత్వం

### దేశ ప్రజలకు మోడీ, అమిత్ షాలు అంబేద్కరుకు క్షమాపణ చెప్పాలి




### దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 21) పార్లమెంట్ వేదికగా జరిగిన రాజ్యాంగ సమీక్షలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను అవమానించిన హెూం మంత్రి అమిత్ షా క్షమార్హుడు కాదని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం అద్దంకి పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నీలం నాగేంద్ర ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, అంబేద్కరును అవమానించిన అమిత్ షాకు కూటమి ప్రభుత్వం గొడుగు పడుతుందన్నారు. దేశ ప్రజలకు మోడీ, అమిత్ షాలు అంబేద్కరుకు క్షమాపణ చెప్పాలన్నారు. గుజరాత్ హెూం మంత్రిగా ఉంటూ, ముస్లింలపై ఊచకోతకు కారణమై, రాష్ట్ర బహిష్కరణకు గురైన అమిత్ షాకు అంబేద్కర్ పేరు ఎత్తే నైతిక అర్హత లేదన్నారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండించాల్సిన ప్రధాని మోడీ, సమర్థింపుగా మాట్లాడటం మోడీ రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. అంబేద్కర్ వల్లే తాను ప్రధాని అయ్యానని పదేపదే చెప్పుకునే మోడీ మాటలకు, అమిత్ షా వ్యాఖ్యలపై మోడీ సమర్థనకు పొంతన లేదన్నారు. మనుస్మృతే తమ రాజ్యాంగమని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని అంగీకరించేది లేదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ నీడలో పాలన చేస్తున్న మోడీ అమిత్ షాలు రాజ్యాంగాన్ని మార్చేందుకు అనేక కుట్రలు పన్నుతున్నారని నాగేంద్ర మండిపడ్డారు. జమిలి ఎన్నికలు జరిపి, 400 ఎంపీ సీట్లు గెలుచుకొని రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కలలు కంటుందన్నారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల పునాదుల మీద నిర్మించబడ్డ బిజెపీకి దమ్ముంటే జమిలి ఎన్నికలు జరపాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికల్లో అంబేద్కర్ ద్రోహులను మతతత్వ పార్టీలను ఓడిస్తామన్నారు. అంబేద్కర్ను అవమానించడం అంటే భారతదేశ సమగ్రతను అవమానించడమే అన్నారు. అంబేద్కర్కు కాంగ్రెస్ ద్రోహం చేసింది కాబట్టి, మేము కూడా అవమానిస్తాం అనే ధోరణిని బిజెపి నేతలు కొనసాగించటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.ఓబీసీలు ఐక్యంగా ఉండాలంటున్న మోడీ, ఎస్సీ ఎస్టీలను మాత్రం వర్గీకరణ పేరుతో చీలుస్తున్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు అన్ని కులాలకు అందేందుకు, ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన రోహిణి కమిషన్ సిఫారసులను మాత్రం అమలు చేయకుండా బీసీలను సైతం మోసం చేస్తున్నాడన్నారు. అంబేద్కరుపై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డుల నుంచి తొలగించాలని, అమిత్రా షాను మంత్రివర్గం నుంచి తప్పించాలని, దేశ ప్రజలకు ప్రధాని మోడీ, అమిత్ షాలు క్షమాపణ చెప్పాలని దళిత బహుజనులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యదర్శి కాకుమాను రవి, వివిధ సంఘాల నాయకులు కోలా ఏసురత్నం, యరమాల శీను, మేకల ఆదినారాయణ, షేక్. ఉస్మాన్, బొనిగల యోగయ్య, అల్లాడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రీ క్రిస్మస్ వేడుకల్లో జనసేన నాయకులు గునుకుల కిషోర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 21) ప్రపంచశాంతికి మనమందరం కలిసి ఉండాలి... సాటి మానవుల పట్ల దయా,క్షమ ప్రేమ కలిగి ఉండాలి. మానవాళికి చాటి చెప్పిన క్రీస్తు ప్రజలు చేసిన తప్పులకు శిలువ అయ్యాడు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండగ ప్రతి హృదయం, ప్రతి కుటుంబం ఆనందంతో వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు జనసేన నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. నెల్లూరు రూరల్ దర్గామిట్ట క్రైస్ట్ హీలింగ్ చర్చి నందు నిర్వాహకులు ప్రవీణ్, రమేష్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఎంతో వైభవంగా క్రిస్మస్ జరుపూతూ చర్చిని నిర్వహిస్తున్న వారు ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంచిపెట్టి,ప్రీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందును ఏర్పాటు చేశారు. అనంతరం జనసేన నాయకులు కిషోర్ తో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు.







## దక్షణాసియాలో జరిగే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతుల సదస్సుకి రైతు స్ఫూర్తి

### సిఈఓ బాలచంద్రకి ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 21) ఇండస్‌ఫుడ్ 2025లో అపెడా భాగస్వామ్యం ఐఈయంయల్ గ్రేటర్ నోయిడా ఉత్తర ప్రదేశ్‌లో జనవరి 8 నుండి 10 2025 వరకు జరుగును ఈ కార్యక్రమానికి మన నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలలానికి చెందిన రైతు స్ఫూర్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై బాల చంద్రకి ఆహానం పంపించడం జరిగింది. ఇండస్‌ఫుడ్ అనేది దక్షిణాసియాలోని ప్రముఖ యఫ్ అండ్ డి మార్కెట్ ఉత్పత్తులు మరియు ప్రాసెసింగ్ టెక్నాలజీని కలిగి ఉందిదీనిని ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. ఇది 1000 కంటే ఎక్కువ అంతర్జాతీయ కొనుగోలుదారులను ఆహ్వానించడం ద్వారా అంతర్జాతీయ కొనుగోలుదారుల ప్రోగ్రామ్‌లు మరియు ఆన్‌లైన్ మ్యాచ్‌మేకింగ్ ద్వారా కొనుగోలుదారులు మరియు బ్రాండ్‌లను కలుపుతుంది, అదే సమయంలో నెట్‌వర్కింగ్ మరియు వ్యాపారం కోసం అవకాశాలను కూడా అందిస్తుంది. ఈ ఈవెంట్ విస్తృత శ్రేణి కొనుగోలుదారులకు కొత్త బ్రాండ్‌లు మరియు సాంకేతికతలను ప్రదర్శించడం మరియు ప్రపంచ పరిశ్రమను ప్రేరేపించడం లక్ష్యంగా యఫ్ అండ్ బి పెట్టుకుంది. అపెడా ,ఐ ఈ యం యల్ గ్రేటర్ నోయిడా, ఉత్తరప్రదేశ్‌లో 08 నుండి10 జనవరి 2025 వరకు షెడ్యూల్ చేయబడిన ఇండస్‌ఫుడ్ 2025లో పాల్గొంటోంది. 2024లో నిర్వహించిన ఇండస్‌ఫుడ్ మునుపటి ఎడిషన్ అపారమైన విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతిదారులు ,ఎగుమతిదారులలో బాగా ప్రాచుర్యం పొందింది. భారతీయ ఆహార ఉత్పత్తులను ప్రదర్శించేందుకు అపెడా పెవిలియన్‌ను సౌందర్యపరంగా రూపొందించారు. బిల్డప్ స్టాల్స్ ఉంటాయి. ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని ప్రాసెస్డ్ ఫుడ్ ఎఫ్‌పీవో, ఎఫ్‌పీసీలు, మహిళా పారిశ్రామికవేత్తలు, ఈశాన్య రాష్ట్రాలు ,హిమాలయ రాష్ట్రాల నుంచి ఎగుమతిదారులు పాల్గొంటున్నారు.

## కంబాలపాడులో ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21) మండలంలోని కంబాలపాడు గ్రామంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత సంక్షేమ పథకాల రథసారథి జన హృదయనేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, ఎస్‌సిసెల్ నాయుకులు మల్లాపురం నరసింహారావు, బాలయ్య, ఆంజినేయులు, బాల అంకయ్య, మల్లి వెంకటేశ్వర్లు, సింహాద్రి, శివ, సిరిపల్లి శివ, బాలు, మల్లాపురం రవికుమార్, చీకతోటి రాజ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో, ఉద్యోగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం

## ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ సమావేశంలో వక్తలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ సమావేశం ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధరణికోట లక్ష్మీనారాయణ , ఏపీ బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ షేక్ అజీజ్ ,ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ బొట్ల సుబ్బారావు, ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ గౌరవ సలహాదారులు చావలి సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో 78 సంవత్సరాల నుంచి చట్టసభల్లోను , ఉద్యోగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దీని అన్నిటికి కారణం బీసీ కుల గణన లేకపోవడం వల్ల అని ఇంకా ఈ అన్యాయాన్ని సహించేది లేదని ఇప్పటికే బీసీ యువత చదువుకొని ఉద్యోగాలు లేక చాలీచాలని జీతంతో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారని, బీసీ విద్యార్థులు బీసీ యువత మేల్కొని బీసీ కులగణన ఉద్యమంలో పాల్గొనాలన్నారు. అప్పుడే రాబోయే మీ పిల్లల భవిష్యత్తుకి బంగారు బాట అవుతుందన్నారు. అనంతరం ఒంగోలు నియోజకవర్గ బీసీ సమన్వయ



కమిటీ చైర్మన్‌గా మోటా భాస్కర్‌ను, (మరాటి) ఒంగోలు నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ గా నాగాళ్ళ వీరాంజనేయులు, (రజిక) అదే విధంగా ఒంగోలు పట్టణ బీసీ సమన్వయ కమిటీ చైర్మన్గా పనిదారపు సుధాకర్,( విశ్వబ్రాహ్మణ ) బీసీ సమన్వయ కమిటీ ఒంగోలు పట్టణ కన్వీనర్ పెండ్యాల శ్రీనివాసరావు,( రజిక ) జిల్లా చైర్మన్ బోట్ల సుబ్బారావు,జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు, వీరిని నియమించడం జరిగింది. వీరు రాబోయే బీసీ కులగణన ఉద్యమంలో అధిక సంఖ్యలో బీసీ యువకులను చైతన్యపరిచి బీసీ కుల గణన ఉద్యమాన్ని బలపితం చేసే దానికి ముందుండాలని తెలిపారు. అదేవిధంగా జిల్లా బిసి సమన్వయ కమిటీలో ప్రతి బీసీ కులం ఒక ప్రతినిధి ఉండేవిధంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ లోకి ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ గా కందుకూరు రమేష్ (శాలివాహన) ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్గా గోనుగుంట కుమార్( విశ్వబ్రాహ్మణ) ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్గా చిక్కుల అనిల్, (రజిక) ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ గా నిమ్మకాయల ప్రసాద్,( యాదవ) ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్గా ఎస్ కే బాబు,(నూర్ భాషా) జిల్లా కమిటీ లోకి తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ తన్నీరు శివప్రసాద్ , ఆవుల సుబ్రహ్మణ్యం, సుతారం శ్రీనివాసరావు ,కుట్టిపోయిన కోటి యాదవ్, పిన్నిక శ్రీనివాసరావు , ప్రకాశం జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి వెంకట్రావు , యాదవ సంఘం నాయకులు అప్పారావు, ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి

### అధికారులను ఆదేశించిన సబ్ కలెక్టర్



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)

కంభం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఇరువైపులా అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా ఆక్రమించడంపై సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇష్టానుసారంగా ఆక్రమించిన వారిపై సోమవారం లోపు అన్ని షాపు యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు .ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ రోడ్డుపైకి ఆయా షాపు యజమానులు ఇతరులు ఇష్టానుసారంగా ఆక్రమించిన వాటిని అధికారులు పరిశీలించడం జరిగింది. బస్టాండ్ నుండి కంభం పట్టణంలోకి పోయే వైపు బస్టాండ్ ఆక్రమణలు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో వ్యాపారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. క్రిస్టమస్ జనవరి పండగ అనంతరం తీస్తే బాగుండని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఏం చేస్తారో వేచి చూద్దాం. సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్ కిరణ్, రెవెన్యూ సిబ్బంది ఎస్ఐ నరసింహారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ సంబరాలు





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)

సంతోషాలను కూడి, ద్వేషాలను తీసివేసి, ప్రేమలను హెచ్చించి, విద్యను భాగించే బృహత్తర జీవన చతుర్విధ ప్రక్రియే గణితశాస్త్ర సమగ్ర స్వరూపమని, మండల విద్యాశాఖాధికారులు బి మాల్యాద్రి, టి శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవ సంబరాలను వేడుకగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేకును కట్ చేసి శ్రీనివాస రామానూజన్ జీవిత విశేషాల ఇతివృత్తాన్ని,గణిత నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న గణిత ప్రాజెక్టులు,అంకురాలు అందరినీ ఆలోచింపజేసాయి.

ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ గణితం జీవితంలో ఓ భాగమని, విడదీయలేని విషయ పరిజ్ఞాన విన్యాసమని, సాధారణ జీవితంలో గణిత ప్రాముఖ్యతలను విద్యార్థులకు వివరించారు. ఇటీవల నిర్వహించిన పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులందరికి వారి స్థాయి ఆధారంగా బంగారు,వెండి, కాంస్య పథకాలను బహుకరించారు. విద్యతో బాటు నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ సహ పాఠ్య ప్రణాళికల అమలుకు అవిరల కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని విద్యాశాఖ అధికారులు ప్రశంసించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి మాల్యాద్రి, టి శ్రీనివాసులు, సిఆర్పిలు మురళీ మోహన్, బాబురావు, అడ్మిన్ రాజశేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 21)

పొదిలి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం జరిగిన పొదిలి మండల రెవెన్యూ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ, గ్రామ,వార్డు,సచివాలయ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి వారిని కలిసి పట్టణంలోని ప్రధాన సమస్యలను తెలిపారు. పొదిలి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని, బైపాస్ రోడ్డు నిర్మించాలని, అలాగే పొదిలి- టంగుటూరు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని కోరుతూ విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ విన్నివించుకున్నారు. దానికి మంత్రి స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని, సంక్రాతి నుంచి పనులు ప్రారంభిస్తున్నట్లు సభాముఖంగా తెలియ జేశారు. దీనివలన వలన నెల్లూరు వెళ్లు ప్రయాణికులకు సమయం ఖర్చు తగ్గుతుందని ఆమె విజ్ఞాపన పత్రంలో తెలిపారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు









(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 21)

మండల కేంద్రమైన పుల్లలచెరువులో వైఎస్ఆర్ సెంటర్ లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత ఉమ్మడిరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి అందరూ కలిసికట్టుగా గ్రూపులు లేకుండా ఐక్యమత్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగ ఒంటరి మహిళలు,అనాధలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో దొంగలు బాబోయ్... దొంగలు

### - రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ - పెంచాలని కోరుతున్న పట్టణవాసులు





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)

ప్రకాశం జిల్లా కంభం పట్టణంలో దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. శుక్రవారం పట్టపగలే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మసీద్ ఆవరణలో ఉన్న ద్విచక్ర వాహనం చోరీ ఘటన మరువక ముందే తాజాగా పట్టణంలో మరో దొంగతనం జరిగింది. పట్టణంలోని అంకాలమ్మ తిప్ప సమీపంలో గంజి చిన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని నిన్న మార్కాపురంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి ఇవాళ ఉదయం కంభం కు వచ్చాడు. ఇంట్లో ఎవరు లేని సమయాన్ని చూసి ఇంటిలోకి ప్రవేశించిన దొంగలు ఇంటిలోని బీరువాను పగలగొట్టి అందులో ఉన్న లక్షన్నర నగదు, రెండు వెండి గిన్నెలు అపహరించి తీసుకొనివెళ్లారు. తలుపులు తెరిచి ఉండడంతో ఇంట్లో దొంగలు పడ్డారని గ్రహించిన ఇంటి యజమాని గంజి చిన్న వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్ ని రంగంలోకి దింపి వేలిముద్రలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు జరగడంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ పెంచి దొంగతనాలను అరికట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## బెల్లం వ్యాపారులతో సమావేశం నిర్వహించిన ఎక్సైజ్ ఎస్ఐ

(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)




కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్లాన్ని అధిక మొత్తంలో రిటైల్‌గా, హెూల్సేల్ గా అమ్ముతున్న వ్యాపారులను పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు చేసి సదరు వ్యాపారులకి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటు సారాయి కట్టడి చేయడానికి నవోదయం 2.0 అనే ప్రోగ్రాము ఏర్పాటు చేయడం జరిగింది. కావున నాటు సారాయి తయారీలో మొదటగా బెల్లం అధిక మొత్తంలో అమ్మకాలు నియంత్రించడం కోసం ఎవరైతే బెల్లము ఎక్కువ మొత్తంలో తీసుకుంటారో సదరు వ్యక్తులెక్క అడ్రస్, వారి ఫోన్ నెంబర్లను సదురు బెల్లం అమ్మకం దారులు ఖచ్చితముగా వారి యొక్క నోట్ బుక్ లలో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఎవరైతే అధిక మొత్తంలో బెల్లాన్ని వారి అడ్రస్ నమోదు చేయకుండా సారాయి తయారీదారులకు ఇచ్చినట్లయితే వారి మీద ఖచ్చితముగా కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియపరచడం జరిగింది. అదేవిధంగా ఎవరైతే బెల్లం హెూల్ సేల్ అమ్మకందారులుంటారో వారు 15 రోజులకు ఒకసారి వారి బెల్లం అమ్మకాలను ఎక్సైజ్ స్టేషన్‌కు సమర్పించాలని ఆదేశించారు.

## కాకాణి పూజిత ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 21)

నెల్లూరు జిల్లా కేంద్రంలోని ప్రగతి చారిటబుల్ ట్రస్ట్, మానసిక వికలాంగుల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జగనన్న పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా, నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాకాణి పూజిత పాల్గొన్నారు. పిల్లల సమక్షంలో కాకాణి పూజితమ్మ భారీ కేక్ కట్ చేశారు. జగనన్న పుట్టినరోజు సందర్భంగా మానసిక వైకల్యం కలిగిన పిల్లలతో సరదాగా గడిపి, ఆడించి,బిస్కెట్ ప్యాకెట్లును పూజి తమ్మ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద,వైకాపా నాయకులు కోదండరామిరెడ్డి, బచ్చుల సురేష్ కుమార్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కొణిదల మోహన్ నాయుడు,మందల వెంకట శేషయ్య, ఇంద్రసేన గౌడ్, రాము, మాజీ కార్పొరేటర్ వెంకట జ్యోతి గారు, వైకాపా జిల్లా అంగన్వాడీ విభాగ అధ్యక్షురాలు పాల లావణ్య , శారద, బషీరా, భారతీ, ఫారీదా, రిజ్వాన, పర్వీన్, మస్తాన్ బీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడులో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 21)

ఉలవపాడు పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత సంక్షేమ పథకాల రథసారథి జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గల ప్రభుత్వ ప్రజా వైద్యశాల నందు అనారోగ్యంగా బాధపడుతున్న రోగులకు బ్రెడ్ పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం.పోతురాజు, జేసీస్ కో ఆర్డినేటర్ వెలిచెర్ల ధనకోటి, జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు వెలిచెర్ల చంద్రశేఖర్, ఎంపీపీ ప్రతినిధి మోహన్ బాబు, వైస్ ఎంఎంపీ పజిల్, ఖాదర్ భాషా, సోషల్ మీడియా ఆలూరి రవి , చిరంజీవి ,చాగోల్లు చంద్రశేఖర్, భీమవరం నాగేశ్వరరావు, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య , కోటు కోటయ్య జమ్ము మాధవ్, కట్ట శ్రీను, సన్నీ పోయిన సుధాకర్, ఆర్టీసీ సుబ్బారావు, సయ్యద్ దస్తగిరి, రాము, వై మాధవరావు, ఎస్ వెంకటేశ్వర్లు , చంద్రమౌళి , రత్నం , శేఖర్ , రాజా , నవీన్,దాసరి రమేష్, ఎస్ శ్రీహరి , దాసరి శ్రీహరి, కోన శ్రీనివాస రెడ్డి, హరిబాబు, అనురాధ, మండలంలో వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# నెల్లూరు నగర నియోజకవర్గంలో ఘనంగా
# వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**సుమారు 2 వేల మంది కార్యకర్తల మధ్య భారీ కేక్ కటింగ్**
**బాణసంచా చప్పుళ్ళు..జై జగన్, జై వైస్సార్సీపీ నినాదాలతో మారుమోగిన ప్రాంగణం**
**మెగా రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 500 మంది కార్యకర్తలు**
**నెల్లూరు నగర వైసీపీ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు**
**హాజరైన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 21)
నెల్లూరు రాంజీ నగర్‌లోని ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియతమ నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు.. నగర నియోజకవర్గ నలుమూలల నుంచి 2 వేల కు మందికి పైగా నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై.. బాణసంచా ధ్వనులతో జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ హాజరై.. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, విద్యార్థులు, యువత, 500 మందికి పైగా యువత రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , పోలుబోయిన అనీల్ కుమార్ యాదవ్ ,అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ప్రజలు చూపిస్తున్న అభిమానం చెరగనిదని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారమని..తిరిగి.. వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జననేత, ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై.. జగన్మోహన్ రెడ్డికి ప్రజలపై ఉన్న అభిమానం తరగనిదని నిరూపించారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని.. చంద్రబాబు నాయుడు ఆశలన్నీ వమ్ము చేసి ప్రజలను నిలువునా దగా చేశాడని పేర్కొన్నారు. ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు తీసేదని.. ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో కూడా మార్పు వస్తుందని.. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు.. సమాయత్తమవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, హంజా హుస్సేని, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు మంచి కంటి శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వర్ రెడ్డి, డివిజన్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కనుపూరు కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌కు కోటంరెడ్డి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 21)
కనుపూరు కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన వర్ధినేని మస్తాన్ నాయుడు, వైస్ చైర్మన్ గా ఎన్నికైన నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన తుళ్లూరు రామయ్యకి టీడీపీ సీనియర్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## రైల్వే పట్టలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)
కంభం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. అటు నుంచి వెళ్తున్న వాహరదారులు మృతదేహాన్ని గుర్తించి స్థానిక రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు రైలులో ప్రయాణిస్తూ జారిపడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మల్లి...భయపడకు మేమున్నాం

**నారా లోకేష్ సేవాసమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచి మల్లికార్జునరెడ్డికి మంత్రి నారాయణ భరోసా**
**వీడియో కాన్ఫరెన్స్‌లో వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 21)
నారా లోకేష్ సేవాసమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచి మల్లికార్జున రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ...వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మల్లికార్జునరెడ్డిని పరామర్శించారు. ఏం మల్లి ఎలా ఉన్నావ్...నీ ఆరోగ్యం ఎలా ఉంది...అని మంత్రి నారాయణ స్వయంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మల్లి... నేను నెల్లూరుకి రాగానే...వచ్చి కలుస్తా....నువ్వేం భయపడకని...మంత్రి నారాయణ ఆయనకి హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తగా పార్టీ, నేను ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## డివైడర్‌ను సరిచేసిన పోలీసు సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)
ఒంగోలులోని ఎమ్మార్వో ఆఫీస్ టర్నింగ్, ఎంఎస్ఆర్ స్టాట్యూ ఎదురుగా ఉన్న డివైడర్ ను రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్ల అవి ట్రాఫిక్ ఇబ్బంది అవడంతో ట్రాఫిక్ సిబ్బంది, వాటిని సరిచేసి ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ పోలీస్‌లు క్లియర్ చేశారు. దీంతో వాహనదారులు ట్రాఫిక్ సిబ్బంది వినోద్, వెంకట్రావు, తదితర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.





## డిఆర్ఆర్‌యం జెడ్పీ స్కూల్లో స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రాం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)
పట్టణంలోని బాలాజీనగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోగల డిఆర్ఆర్‌యం జడ్‌పి స్కూల్ నందు శనివారం స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రములో భాగంగా స్కూల్ విద్యార్థులకు బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్ కంటి వైద్య పరీక్షలు, 4 డిఎస్ కండిషన్స్ స్క్రీనింగ్ నిర్వహించారు. 40 మందికి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 6 మంది విద్యార్థులకు కంటి సమస్యలు, దంత సమస్యలు, చర్మ వ్యాధులు, రక్తహీనతను గుర్తించి డిఇఐసి (జిల్లా బాలబావిత కేంద్రము) నకు రెఫరల్ చేయడం జరిగింది. పుట్టుకతో వచ్చే లోపాలు విటమిన్ లోపాలు పిల్లలకు వచ్చే వ్యాధులు, డెవలప్ మెంటల్ డిసీజెస్ ఉన్న పిల్లలను గుర్తించి వారికీ తగిన చికిత్సకు డిఇఐసికి పంపవలసినదిగా కోరారు. ఈ కార్యక్రములో డాక్టర్ భగీరధి ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి, డాక్టర్ సాయి సంతోష్, స్కూల్ హెడ్ మాస్టర్ పి వెంకటరావు. మేనేజర్ స్టెఫీగ్రాఫ్, ఎఎన్‌యమ్స్ ఆషాలు, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.






## మండలంలో శ్రీనివాస రామానుజన్ జయంతి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 21)
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాలిచర్లలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కేశవరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గణిత ఉపాధ్యాయులు ఏస్.వి.యల్. నారాయణ రావు ,గణిత అవధానాన్ని నిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. విద్యార్థినులు ప్రుచ్ఛకులుగా వ్యవహరించారు. గణితంలోని కొన్ని మూల సూత్రాలను తీసుకొని ఈ అవధాన కార్యక్రమాన్ని నారాయణ రావు చాలా చక్కగా సమాధానాలను చెప్పటం జరిగింది. అవధానం తర్వాత నారాయణ రావుని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దయ్య,వెంకట స్వామిరెడ్డి, భాస్కర నాయుడు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## కమలా కాన్సెప్ట్ స్కూల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 21)
స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ మార్కాపురంలో గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మాథ్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పాఠశాలలో టాలెంట్ టెస్ట్ క్విజ్ మరియు మ్యాచ్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. పెద్ద పుల్లయ్య గారు మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించిన మ్యాచ్ ఎగ్జిబిషన్ న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన ఉత్తేజమైన సందేహాలను విద్యార్థులకు అందించారు. అలాగే నిత్యజీవితంలో గణితంకు గల ప్రాముఖ్యతను వివరించారు. ఎం.పెద్ద పుల్లయ్య,మాట్లాడుతూ రామానుజన్ జీవితంలో ఏ విధంగా విజయం సాధించారో అలాగే విద్యార్థులు అందరూ కూడా విజయం సాధించాలని తెలిపారు. అలాగే పాఠశాల వైస్ ప్రెసిడెంట్ పి పవన్ కుమార్ మాట్లాడుతూ గణితంలో ప్రావీణ్యం సాధించడం ద్వారా అన్ని శాస్త్రాలలో ప్రావీణ సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ మరి క్విజ్ ,మ్యాచ్ ఎగ్జిబిషన్లో మంచి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు చివరగా విద్యార్థులందరికీ మిఠాయి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మాథ్స్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ఈ ప్రోగ్రాంలో విజయవంతంగా ముందుకు నడిపించారు.

## ఒంగోలులో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఒంగోలు పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు. బైపాస్ రోడ్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన కేకును జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్ సమక్షంలో కట్ చేశారు.ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల హృదయాలలో నిలిచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పథకాలకు తూట్లు పొడుస్తూన్నారని విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తమ పార్టీ నిరంతర పోరాటం సాగిస్తోందని అన్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అతిథులు ప్రారంభించారు. ఈ వేడుకల్లో బొట్ల సుబ్బారావు, కుట్టుబోయిన కోటి యాదవ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి







**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, డిశంబర్ 21)**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, ఈ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామీ పేర్కొన్నారు. శనివారం మండలం అయ్యపురాజుపాలెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సునకు మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామీ హాజరై భూ సమస్యల పై వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత సమస్యల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ, భూ సమస్యలపైనే వస్తున్నాయని, ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్నీ రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. అన్ని శాఖల అధికారులను రెవెన్యూ సదస్సులవద్ద అందుబాటులో వుంచి తక్షణం పరిష్కరించ దగ్గ ఆర్జీలను పరిష్కరిస్తూ, తక్షణం పరిష్కారం చూపలేనివి నిర్దిష్ట గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. వారసత్వంగా వచ్చిన భూ హక్కు సంబంధిత వారసులకు అందిచడమే లక్ష్యమన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామ ప్రజల నుండి వచ్చిన ఆర్జీలకు రసీదు ఇవ్వడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వచ్చిన అర్జీల్లో సత్వరం పరిష్కారం చూపే అవకాసం వుంటే వెంటనే సంబంధిత అర్జీను పరిష్కరించడం, సత్వరం పరిష్కారం చూపలేకపోతే నిర్దిష్టమైన టైం లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సు లో కేవలం భూ సంబంధిత సమస్యలే కాకుండా ఇతర సమస్యలపై అర్జీలు వచ్చినా స్వీకరించడం జరుచున్నదన్నారు. కుల ధృవీకరణ, ఫ్యామిలి మెంబర్స్ సర్టిఫికేట్ కొరకు వచ్చిన దరఖాస్తులను తక్షణం పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుచున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం కార్యక్రమాన్ని గ్రామా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి , ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తహశీల్దార్ నరసింహారావు, ఎంపిడిఓ జగదీష్,మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 21)**

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం ప్రముఖ గణిత శాస్త్ర కోవిదులు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు అధ్యక్షతనలో రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడుతూ సభ జరిగింది. ఈ సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రోజు వారీ జీవితంతో గణిత శాస్త్రం ముడిపడి ఉందని, గణిత శాస్త్రానికి వన్నె తెచ్చిన రామానుజన్ సేవలను కొనియాడారు. తరువాత చరిత్ర అధ్యాపకులు గారపాటి గోపీ చంద్ ప్రకాష్, కామర్స్ అధ్యాపకులు జ్యోతి, లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు హనుమంతరావు, ఆంగ్ల అధ్యాపకులు సుబ్బాచారి, ఫిజిక్స్ అధ్యాపకులు శ్రీనివాసులు, జంతు శాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు, అర్ధశాస్త్ర అధ్యాపకులు వల్లూరుయ్య, తెలుగు అధ్యాపకులు మాధవరెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు సుభాషిణి, గణిత శాస్త్ర అధ్యాపకులు వై మల్లికార్జున పాల్గొని రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం మార్చిలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సమక్షంలో గణిత అధ్యాపకులు బహుమతి ప్రధానోత్సవం చేసారు.

## భీమవరంలో జగన్ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 21)**

మండలంలోని భీమవరం గ్రామంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత సంక్షేమ పథకాల రథసారథి జన హృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమవరం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)**

మాజీ సిఎం, వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కంభంలోని కందులాపురం సెంటర్లో తొలుత డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే,గిద్దలూరు వైసిపి ఇన్చార్జి కుందూరు.నాగార్జున రెడ్డి పాల్గొని భారీ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె. చెన్నారెడ్డి, వైసిపి నేత చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, ఎంపీపీ తులసమ్మ, వైసిపి అధ్యక్షుడు గొంగటి చెన్నారెడ్డి, కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసిం, కందులాపురం సర్పంచ్ బత్తుల రజని, వైస్ ఎంపీపీలు సయ్యద్ ఆసియా, ఎన్.రామ్మూర్తి, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ సలీం, ఎంపీటీసీలు ఆనంద్ ప్రదీప్, ఎస్.ఎండి.రఫీ, మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్. హుస్సేన్ బాషా, మాజీ ఎంపిటిసి షేక్ జాకీర్, షేక్ డిష్ మున్నా,సాంబశివారెడ్డి, చిన్న కంభం సర్పంచ్ షేక్ రసూల్, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవికుమార్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి నుంచి విముక్తికి ధ్యానం అవసరం

### ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు

### పోలీసు కల్యాణ మండపంలో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)**



ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో పోలీస్ సిబ్బందితో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిరోజు ఎన్నో సవాళ్ల ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని గురవుతున్నారని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని, ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యమన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రతిరోజు కనీసం 20 నిమిషాలు ధ్యానం చేయడం మన ఆరోగ్యానికి, మానసిక శాంతికి ఎంతో అవసరమన్నారు. ఆర్ట్ అఫ్ లివింగ్ శిక్షకులు క్రాంతి పోలీస్ సిబ్బంది చేత ధ్యానం చేయించి, ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను అందరికీ వివరించారు. వారితోపాటు అపెక్స్ బాడీ మెంబర్ రాజేంద్రప్రసాద్ ,ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు,ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామిరెడ్డి, ఆర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21న ప్రపంచ ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగింది.





## మెప్మా కార్యాలయంలో క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**

క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ సిబ్బంది స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాలతో కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న మెప్మా కార్యాలయంలో మెప్మా పీడీ తేళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలసి కార్యాలయంలో క్లీన్ చేశారు. పీడీ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కూర్చునే ప్రదేశాల్లో సిబ్బంది శుభ్రతగా ఉంచుకోవాలని , కార్యాలయాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని,ఫైల్స్ చెల్ల చెదురుగా లేకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెప్మా కార్యాలయ సిబ్బంది,ఆర్పీలు పాల్గొన్నారు.

## తక్షణమే అమిత్ షా క్షమాపణలు చెప్పాలి ఎమ్మార్పీఎస్ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కందులాపురం సెంటర్లో కొవ్వొత్తుల నిరసన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకుడు షాలెం రాజ్ మాట్లాడుతూ అసెంబ్లీలో అంబేద్కర్ ని అవమానిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మీకు వేరే పని లేదా ఎప్పుడు అంబేద్కర్ని స్మరిస్తున్నారని ఏదో ఒక దేవుడిని స్మరిస్తే పుణ్యమైనా వస్తుందని అనడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో మూడు లక్షలకు పైగా దేవుళ్ళు ఉన్నారని కానీ బడుగు బలహీన వర్గాల వారికి దళితులకు అంబేద్కర్ దేవుడని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే హోం శాఖ మంత్రి



## నలగండ్లలో ఘనంగా మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 21)**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు సందర్భంగా హనుమంతునిపాడు మండలం నల్లగండ్ల గ్రామంలో శనివారం రోజున కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో నలగండ్ల ఎస్సీ పాలెం లో దద్దాల యూత్ ఫోర్స్ ఘనంగా కేక్ కట్ చేసిన అనంతరం నల్లగండ్ల వైయస్సార్ యూత్ లీడర్ సుందర్ మాట్లాడుతూ దద్దాల అన్న చేసిన పేద ప్రజలకు సహాయార్థం చేస్తూ నేనున్నానంటూ ఆపదలో ఉన్న వాళ్లను పరామర్శించి వాళ్ళ కష్టాలు తెలుసుకొని ఆయనకి తగినంత సహాయాన్ని అందించి వాళ్ళని గట్టెక్కించే ఏకైక వ్యక్తి దద్దాల నారాయణ అంటూ ఎంతోమంది నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ మా పేద ప్రజలకి ఆ దేవుడు పంపిన నాయకుడు దద్దాల నారాయణ అన్న కావడంతో మాకు ఎంతో ఆనందకరంగా ఉందంటూ నాయకుడిని చూస్తున్నాం అదే విధంగా దద్దాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు వృద్ధులకు దుప్పట్లు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ పేదప్రజల్లో మానవత్వం చాటుకున్న దద్దాల అన్నకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న నల్లగండ్ల ఎస్సీ పాలెం కాలనీ వాసులు దద్దాల ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ చేయడం లో భాగంగా నల్లగండ్ల యూత్ లీడర్ సుందర్ బ్లడ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేశపోగు జైపాల్, ప్రసంగి, బెన్నీ, నాగేంద్రబాబు, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.





## త్రిపురాంతకంలో మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిశంబర్ 21)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, మిఠాయిలను మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులు మండల కన్వీనర్ పోల్‌రెడ్డి, మండల మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్),ఒంగోలులో ఘనంగా వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా, డిసెంబర్ 19న విద్యార్థులతో ప్రమాణం చేయించడం, 20న ర్యాలీ నిర్వహించడం, 21న జిల్లా స్థాయి వక్తృత్వం,వ్యాసరచన పోటీలు జరిపారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలను సాధించిన విద్యార్థులు డిసెంబర్ 23న విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. అక్కడ విజయం సాధించిన వారికి డిసెంబర్ 24న బహుమతి ప్రదానోత్సవం ఉంటుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భాగస్వామ్యంతో ర్యాలీని ప్రారంభించి, ఈ ర్యాలీ శ్రీమతి పి. కుసుమా కుమారి (కామర్స్ డిపార్ట్‌మెంట్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కె.రాణి, ఎం. పద్మ, సురేష్ వంటి బోధనేతర సిబ్బంది ,విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## నీటిపారుదలశాఖ ఎన్నికలు నిర్వహించిన సబ్ కలెక్టర్





(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 21)

కంభం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా, ఎన్నికల అధికారిగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొని ఎన్నికలు నిర్వహించారు . ఈ ఎన్నికల్లో కంభం నీటిపారుదల ఛైర్మన్ గా పార్ష ఆదినారాయణ(ఆదెయ్య అన్న) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్ గా నన్నే బోయిన వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో కంభం మండల తహసిల్దార్ కిరణ్, పలు శాఖల అధికారులు, మండల, స్థానిక టిడిపి నాయకులు పాల్గొని ఎన్నికలు సజావుగా నిర్వహించారు. అనంతరం కంభం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన ఛైర్మన్ ఆదినారాయణను సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 21)

శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ధూళిపాళ్ల వీరభద్రరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్, దూళిపాళ్ళ వివేకానంద అనంతరం ఆలయ పూజారులు వారిని ఘనంగా సన్మానించారు.

# జగన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఒంగోలు గోరంట్ల మల్టీప్లెక్స్ ఎదురుగా గల వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి చుండూరి రవిబాబు నగర పార్టీ అధ్యక్షులు కటారి శంకర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కఠారి ప్రసాద్, కుట్టుబోయిన కోటి యాదవ్, చావల శివప్రసాద్, ఫణిదల సుధాకర్, కుట్టు బోయిన సురేష్ ,సాదం విజయలక్ష్మి భూమిరెడ్డి రమణమ్మ, ఉప్పలపాడు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.









# గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామీ

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 21)



క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామీ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలసి టంగుటూరు మండలంలోని సురారెడ్డిపాలెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సూరారెడ్డిపాలెం ఎస్సి కాలనీ సందర్శించి పారిశుద్ధ్య ఏర్పాట్లను, సైడు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని తాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నామని ఎస్సి కాలనీ వాసులు తెలపగా, స్పందిస్తూ మూడు రోజుల్లో వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తు చేయించి తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనలోనే గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం లక్ష్యంతో ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందిస్తాం మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం డ్రైవ్ మోడ్ లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగానే అన్నీ గ్రామాల్లో పారిశుద్ధ్య డ్రైవ్ ను చేపట్టుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి




### హెల్మెట్ ఒక ప్రాణాన్ని కాపాడటమే కాదు.... ఒక కుటుంబాన్ని రోడ్డు మీద పడకుండా చేస్తుంది మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి


(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 21)

హెల్మెట్ ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ఒక కుటుంబాన్ని రోడ్డు మీద పడకుండా చేస్తుందని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు సింగరాయకొండ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కుటుంబ యాజమానిని కోల్పోయిన ఆ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయ్యన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని మంత్రి డాక్టర్ డోలా సూచించారు.





## అంగరంగ వైభవంగా భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామా దూత స్వామి అష్టలక్ష్మీ సిద్ధి స్థాపన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 21)

శనివారం అంగరంగ వైభవంగా భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామా దూత స్వామి అష్టలక్ష్మీ సిద్ధి స్థాపన కార్యక్రమం నెల్లూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగ జరిగింది. ముఖ్య అతిధులు కోలాహాలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాకేష్ దంపతులు కార్య నిర్వాహకులుగా కార్యక్రమాన్ని జరిపించారు. నెల్లూరు పట్టణంలో భగవాన్ శ్రీ శ్రీ రామదూత స్వామివారి అనుగ్రహాలు ఇక్కడున్న ప్రజలు అందుకున్నారు, ఇక్కడ భగవాన్ శ్రీ శ్రీ రాముదూత స్వామి యొక్క పాదపూజ శ్రీ వేణు దత్తాత్రేయ స్వామి యొక్క పాదపూజ మహోత్సవము అష్టలక్ష్మి సిద్ధి స్థాపన జరిగింది. కార్యక్రమంలో ఎంతో మంది భక్తులు భగవాన్ శ్రీ రాముదూత స్వామి వారి దివ్య ఆశీస్సులు అందుకున్నారు వారి సాక్షాత్తు కలియుగ ప్రత్యక్ష దైవం మనకు అవధూతలు అనేవారు ఒక అవతారంలో ఒక యుగంలో వస్తూ ఉంటారు మనకు శ్రీ బాబా శ్రీ వల్లభులు , వీరబ్రహ్మేంద్రస్వామి అలాగే భగవాన్ శ్రీ శ్రీ వేణు దత్తాత్రేయ స్వామి వారి అదే పరంపరలో వచ్చినటువంటి మహానుభావుడు మహా శక్తి సంపన్నుడు హిమాలయవాసులు అవధూత చక్రవర్తి భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి భగవాన్ శ్రీ శ్రీ రామదూత స్వామి వారు మన కలియుగంలో దాంపత్య బంధం అనేది సక్రమంగా సంతోషంగా ఉంటే కుటుంబాలు క్షేమంగా ఉంటాయి మరియు సమాజం మరియు అందరూ బాగుంటారు అని అన్నారు సుఖ సంతోషాలతో ఉంటారని స్వామి వారు ఈ కలియుగంలో శ్రీ వేణు దేవ స్వామి దాంపత్య గ్రంథాన్ని హిమాలయాల్లో అష్టలక్ష్మి సిద్ధిస్తాప ఎన్నో యజ్ఞ యాగాలను నిర్వహిస్తూ ఆ యొక్క విద్య ఫలాన్ని వారు చేస్తున్న వంటి తపశక్తున్ని భగవాన్ శ్రీ శ్రీ రామదూత స్వామి మనందరి కోసము ఈ లోక కళ్యాణం కోసము వారి యొక్క తపశక్తిని ఇక్కడికి స్వామివారి విచ్చేసి అందరికీ వారి యొక్క శక్తిని, విద్యను అనుగ్రహాన్ని అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాకేష్ దంపతులు కార్యనివాహకులుగా ఉండి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తండోప తన్నులుగా వచ్చి పాల్గొన్నారు.


## స్పిక్, గ్రీన్ స్టార్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, డిశంబర్ 21)

స్పిక్, గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపనీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఆర్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన అవగాహన సదస్సులో రీజనల్ మేనేజర్ సి. గంగాధర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడానికి రైతులకు వివిధ పంటలపై అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వరి, మిరప, మామిడి పంటలలో చేపట్టాల్సిన పోషకాల యాజమాన్య పద్ధతులు,సస్య రక్షణ చర్యలు,పంటలకు సోకే చీడ పురుగులు తెగుళ్ళు, వాటి నివారణ చర్యల గురించి విశదీకరించారు.ఈ సదస్సులో పాల్గొన్న 350 మంది రైతులకు భోజనవసతి కల్పించారు. కార్యక్రమంలో ప్రాంతీయ మేనేజర్ శివ శంకర్, సీనియర్ శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, ఉమా మహేశ్వర్‌రెడ్డి, సాయికృష్ణ, డీలర్లు రామ్మూర్తి నాయుడు, కన్నయ్య నాయుడు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

ఎమ్మెల్యే వారి నివాసం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు దామచర్ల జనార్దన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రులలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్ధిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్దిక సహాయం మంజురుచేయడం జరుగుతోందని, అందులో భాగంగా ఈ రోజు నియోజకవర్గంలో 21 మందికి 54 లక్షల ఆర్థిక సాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.



# మురుడేశ్వర్ నందు జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, డిశంబర్ 21)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్‌జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు మురుడేశ్వర్ ప్రకాశం జిల్లా, కనిగిరి నియోజకవర్గం, చంద్రశేఖరపురం మండలంలోని అరివేముల గ్రామ పంచాయతీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మెడిబోయిన రమణయ్య ఆధ్వర్యంలో శబరిమళ యాత్ర వెళ్లే మార్గ మధ్యంలో కర్ణాటక రాష్ట్రంలో గల మురుడేశ్వర్ నందు జననేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అనంతరం ఒకరికి ఒకరుశు భాకాంక్షలు తెలుపుకున్నారు. రానున్న జమిలి ఎన్నికల్లో మరొకసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, సంక్షేమ పథకాలు కొనసాగాలని వారు కోరారు. కార్యక్రమంలో మాల దారులైన బోట్ల తిరుమలకొండయ్య, నరాల వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి సురేష్, యమ్, శ్రీకాంత్, బి. రమణయ్య, వెంకటరెడ్డి, చోడ వేణు, పూణే వేణు, తిరుపాలు, రామస్వామి, పూణే అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.







# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయండి

**ప్రతి పథకాన్ని గ్రామాలకు చేరువ చేయాలి**
**దిశ సమావేశాలతో జిల్లా అభివృద్ధికి ప్రణాళిక**
**ఎంపిగా జిల్లా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యత**
**పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 21)

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేసుకోవడమే ఈ దిశ సమావేశం ముఖ్య ఉద్దేశంగా ఎంపీ చెప్పారు. జిల్లా అభివృద్ధి ప్రణాళిక, ప్రభుత్వశాఖల మధ్య సమ్వనయంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడానికి ప్రతి మూడు నెలలకొకసారి ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం 67 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి పథకం ప్రయోజనాన్ని మన జిల్లా ప్రజలకు అందించడం, జిల్లా అభివృద్ధికి కృషి చేయడం పార్లమెంటు సభ్యుడిగా తన బాధ్యత అని వేమిరెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు ఆయన ప్రధానంగా ఈ కమిటీ సమావేశంపైనే తనతో ప్రస్తావించారని, జిల్లాలో ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని తనతో చెప్పారన్నారు. గుజరాత్ లో కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకుని తన పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని, ఒకసారి ఆ నియోజకవర్గాన్ని సందర్శించి అధ్యయనం చేయాలని ప్రధాని సూచించినట్లు ఎంపీ చెప్పారు. జిల్లాస్థాయి అధికారులందరూ కూడా తమశాఖల పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా ప్రజలకు చేరువ చేయడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులకు ఎటువంటి ఇబ్బంది లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందుతాయని ఎంపీ చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల పరిష్కారానికి పది పార్లమెంటు నియోజకవర్గాలను ఒక సీనియర్ కేంద్ర మంత్రికి కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలోని మారుమూల గ్రామానికి కూడా రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మిస్తున్న అన్ని గృహాలను కూడా పేదలకు ఉపయోగపడేలా త్వరగా నిర్మించాలన్నారు. జల్‌జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, భేటీ బచావో భేటీ పడావో, పిఎం పోషణ (మిడే డే మీల్స్), జనని సురక్షి యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సామాజిక పింఛన్లు, ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ మొదల్కైన పథకాలను సక్రమంగా వినియోగించుకునేందకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, ఈ పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని ఆమె సూచించారు. చింతా రెడ్డిపాలెంలో అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి 16 లక్షలు మంజూరు చేసిన ఎంపీ వేమిరెడ్డికి, చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో 40 లక్షలతో ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మించిన తిరుపతి ఎంపీ గురుమూర్తికి, చిన్న చెరుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు ప్రహరీ గోడను మంజూరు చేసిన కలెక్టర్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే వీటి ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆమె చెప్పారు. అలాగే చింతారెడ్డిపాలెంలో అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, దీనివలన సుమారు 20 గ్రామాలకు రాకపోకలు సులభతరమవుతాయని ఆమె ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పేర్కొన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూసార పరీక్షల ఫలితాలను రైతులకు అర్థమయ్యేలా వివరించడం లేదని, పరీక్షలు చేసిన తర్వాత భూమి లోటుపాట్లను రైతుకు వివరించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సత్యవాణి కి సూచించారు. అలాగే అంగన్వాడి సాక్ష్యం పథకం పై ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని, ఎంపిక చేసిన అంగన్వాడి కేంద్రాల వివరాలను తెలపాలని ఐసిడిసిఎస్ అధికారికి సూచించారు. కావలి శాసనసభ్యులు దగ్గుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తరహాలో ప్రధానమంత్రి ఫసల్ బీమా ను అమలు చేయాలని, ఒక హెక్టారుకు రూ 420 ప్రీమియం చెల్లించడం రైతుకు కష్టతరంగా ఉందని, ఈ ప్రీమియంను కూడా కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలు ఎంతో ప్రాముఖ్యత గలవని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం విలువను తెలిసేలా ప్రతి అంగన్వాడి కేంద్రంలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఐ సి డి ఎస్ పి డి కి సూచించారు. జిల్లాను ఒక యూనిట్ గా తీసుకుని వర్షాలకు నీరు చేరుతున్న అంగన్వాడీ కేంద్రాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రావెల్ తో పూడ్పించే కార్యక్రమాన్ని చేపట్టేలా ఆలోచన చేయాలని ఎంపీ గారికి విజ్ఞప్తి చేశారు. ప్రహరీ గోడ లేని పాఠశాలను గుర్తించి గోడలు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతి గదినే తరగతి గదిగా వినియోగించుకుంటూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సరిపడినన్ని అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత వ్యవసాయం, ఐసిడిఎస్, వైద్యం, గృహ నిర్మాణం, సమగ్ర శిక్ష, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, డి ఆర్ డి ఏ, డ్వామా తదితర శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఆర్ డి ఏ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, సుశీల, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, డిప్యూటీ డిఎంహెచ్వో ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్లీన్ ప్రకాశం - గ్రీన్ ప్రకాశం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 21)

హనుమంతునిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి, కలెక్టర్ ఆదేశాల మేరకు మూడవ శనివారం క్లీన్ ప్రకాశం గ్రీన్ ప్రకాశం అనే నినాదంతో మెగా శానిటేషన్ డ్రైవ్ హనుమంతునిపాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుభ్రం చేయు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 21)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీ భూమి మీ హక్కు అనే నినాదంతో గ్రామస్థాయిలో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే ఈ రెవెన్యూ సదస్సులు అని తడ తాసిల్దార్ శనివారం కాదలూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో తెలిపారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు భూ కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణం లో తేడాలు, రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, వాటిపై వినతుల తీసుకొని పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు. గ్రామనత్తం భూమి ఆక్రమణలో ఉందని తహసిల్దారుకు అర్జీ రూపం లో తెలుపుగా వెంటనే స్పందించిన తహసిల్దార్ ఆ భూమిని కొలిపించి స్కూలు క్రీడా మైదానం కు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం హయాంలో వాళ్ల బొమ్మలతో ముద్రించిన పాస్ పుస్తకాలను రద్దుచేసి ప్రభుత్వ రాజముద్రలతో కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని తెలిపారు. పై కార్యక్రమంలో సర్పంచ్ రామ్మూర్తి,ఆయకట్టు సర్పంచ్ వేలూరు మస్తానమ్మ, మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నాయకులు వేలూరు చంద్రయ్య, వల్లాం విజయమ్మ, మండల సర్వేయర్ పెంచలయ్య, సీనియర్ అసిస్టెంట్ వనజ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో జగన్ సీఎం కావాలి

### మాజీ ఎమ్మెల్యేలు అన్నా జంకె

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 21)

మార్కాపురం పట్టణంలో స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పలుచోట్ల వైసిపి నాయకులు సేవా కార్యక్రమాల్లో నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇన్చార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి సుపరిపాలన, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, నవరత్నాలు పేద ప్రజలు ఎప్పటికీ మరువలేనివి అన్నారు. అనంతరం వైసీపీ నాయకులు జంకె వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వచ్చే జమిలి ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడానికి దేవుడు ఆశీస్సులు జగనన్నకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, మాజీ రాష్ట్ర మైనార్టీ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, చెప్పి నాయకులు గుంటక చెన్నారెడ్డి, కౌన్సిలర్లు కరిముల్లా, ఉత్తంకుమార్, నాయకులు, కార్యకర్తలు, జగన్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## 100 రోజులు జీవనోపాదుల జాతర

### మెప్మా మహిళలతో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 21)

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఇంటికో వ్యాపారవేత్త, జీరో పావర్టీ , పూర్ టు రిచ్, డబల్ ఇన్కమ్ వంటి ముఖ్యమంత్రి లక్ష్యాలకు అనుగుణంగా మెప్మా లో జీవనోపాదుల జాతర వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పై ఈరోజు మెప్మా ప్రకాశం జిల్లా కార్యాలయం ఒంగోలు నందు కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లకు అవగాహన కల్పించడం జరిగినది. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ ద్వారా 95% మంది సభ్యులను మ్యాపింగ్ పూర్తి చేయడం అయినది. ఈ మహిళలకు మరియు వారి కుటుంబ సభ్యులకు అందుబాటులో, అమలలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా మైక్రో, చిన్న మరియు మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ఏర్పాటు చేసిన జీవనోపాధులని “ఆన్లైన్ లైవ్లీ హుడ్ ట్రాకర్” ద్వారా ఎప్పటికప్పుడు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. డ్వాక్రా మహిళా గ్రూపుల వలె పురుషుల గ్రూపులను – నిర్మాణ రంగం, రవాణారంగం, గృహసేవకులు, వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ కార్మికులు, భద్రత సేవలు అందించే వర్గాలతో కూడా ఏర్పాటుచేయవలసిందిగా ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఈ కామర్స్ ద్వారా వివిధ రకాలైన టెక్నీషియన్స్, బ్యూటీషియన్స్, ఎలక్ట్రికల్స్, టీవీ, ఏసి మెకానిక్ సేవలను ఆన్లైన్ ద్వారా సంప్రదించిన వారికి నాణ్యమైన సేవలను సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా “ హోమ్ ట్రయాంగిల్ “ వారిచే ఎంపిక చేయబడిన నిష్ణాతులైన వారి సహకారంతో అందజేయుటకు చర్యలు తీసుకొనుచున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశించిన విధంగా ప్రతి మాసంలో మూడో శనివారము ప్రతీ కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెప్మా పీడీ టీ రవికుమార్ తెలిపారు. శనివారం స్వయంగా వారి కార్యాలయంలో డీపీఎంయు సిబ్బందితో కలిసి ఆయన కూడా కార్యాలయ పారిశుద్ధం కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రకాశం జిల్లా టెక్నికల్ ఎక్స్పర్ట్లు డి సంతోష్ కుమార్, కే రాణి, బీవీ ఫణి కుమారి, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి కల్పన, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్‌లు, స్కిల్ డెవలప్మెంట్ శాఖ నుండి అనూష, వారి సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దారవీడులో జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 21)

మండలంలోని పెద్దారవీడు గ్రామంలో సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా టపాసులు పేల్చి కేకు కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లు వెంకటేశ్వరరెడ్డి, కాల్వ వెంకటరెడ్డి, వెన్న అల్లురిరెడ్డి, సచివాలయ మాజి కన్వీనర్లు వెన్న కాశిరెడ్డి, పొందుగుల సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ వీరారెడ్డి, యువజన విభాగా అధ్యక్షుడు దుగ్గెం దినేష్, మార్కెట్ వైస్ చైర్మన్ డి కాశయ్య, గొట్టం మల్లికార్జున్‌రెడ్డి, అల్లు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ స్కూల్ చైర్మన గుండారెడ్డి పోలిరెడ్డి, గొట్టం సుబ్బారెడ్డి, వీరాచారి, వార్డు మెంబర్లు గొట్టం హనుమంతరెడ్డి, వేశపోగు కమలహాసన్, నాలి కాశయ్య, మాజీ డీలర్ భాస్కర్, కాశీరావు, వేశపోగు కరుణయ్య, వేశపోగు సల్మాన్, వేశపోగు నాగయ్య, వేశపోగు శ్యాంబాబు, రుద్రపాటి పిచ్చయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉలవపాడు పట్టణంలో జగన్ పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 21)

ఉలవపాడు మండలం ఉలవపాడు పట్టణంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత సంక్షేమ పథకాల రథసారథి జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గల ప్రభుత్వ ప్రజా వైద్యశాలలో అనారోగ్యంగా బాధపడుతున్న రోగులకు బ్రెడ్ పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం. పోతురాజు, జేసీస్ కో ఆర్డినేటర్ వెలిచెర్ల ధనకోటి, జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు వెలిచెర్ల చంద్రశేఖర్ ,ఎంఎంపీ ప్రతినిధి మోహన్ బాబు, వైస్ ఎంఎంపీ పజిల్, ఖాదర్ భాషా, సోషల్ మీడియా ఆలూరి రవి , చిరంజీవి ,చాగోల్లు చంద్రశేఖర్, భీమవరం నాగేశ్వరరావు, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య , కోటు కోటయ్య జమ్ము మాధవ్, కట్ట శ్రీను, సన్నీ పోయిన సుధాకర్, ఆర్టీసీ సుబ్బారావు , సయ్యద్ దస్తగిరి, రాము, వై మాధవరావు గారు, ఎస్ వెంకటేశ్వర్లు , చంద్రమౌళి , రత్నం , శేఖర్ , రాజా , నవీన్,దాసరి రమేష్ , ఎస్ శ్రీహరి , దాసరి శ్రీహరి , కోనం శ్రీనివాస రెడ్డి, హరిబాబు, అనురాధ, మండలంలో వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.